# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - 81 సంచిక - 05 జనవరి-మార్చ్ - 2016

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం



## హోలీ మరియు ఉగాది శుభాకాంక్షలు

# PADMASHALI MITRA MANDALI
# పద్మశాలి మిత్ర మండలి

IT Certificate of 80G No. DIT(E)/MC/1228/2009-10
Societies Act. Regn. No. BOM. 413/78 G.B.B.S.D., Public Trust Act Regn. No. F-5067 (Mumbai)
11, Bajiwala Bldg. No. 8R, Sayani Road, Mumbai – 400 025. E.mail2pmm@gmail.com




## తెలుగు భాంధవులందరికీ

# ఉగాది శుభాకాంక్షలు




## BOARD OF TRUSTEES

Trustee Chairman
**Jilla Govardhan**

Trustee Convener
**Pitla Balakrishna**

Trustees

Racharla Shankar, Yapuram Venkateshwar, Vannam Satyabushanam
Bandi Gangadhar, Perla Janardhan, Adepu Srihari, Talakokkula Gangadhar

## MANAGING COMMITTEE

President
**Thumma Satyabanu**

Vice Presidents
**Gadde Venkateshwar**
**Arutla Mallaiah**

Gen. Secretary
**Chatla Rameysh**

Treasurer
**Talakokkula Subhash**

Org. Secretary
**Boddu Rajendra**

Edu. Secretary
**Chatla Satyanaryana**

Cultural in-Charge
**Gajjal Rajashree**

Sports in-Charge
**Chiluvery Govardhan**

Internal Auditor
**Boddu Raghunath**

Committee Members

Racharla Mallesham, Muskuri Bharati, Ambati Vasanta
Chiluka Anand, Kokkula Chandramohan, Ponna Jayant

Advt.




# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

**The Bombay Andhra Mahasabha & Gymkhana**

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832

E-mail: mahasabha@gmail.com   Web: www.bamsg.org

**దర్పణం** తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక   **జనవరి-మార్చ్ - 2016**



**అధ్యక్షులు / సారథ్యం**

**సంగం ఏక్‌నాథ్**

**ప్రధాన కార్యదర్శి / సహకారం**

**యాపురం వెంకటేశ్వర్**

**ఉపాధ్యక్షులు / సంపాదకులు**

**సంగెవేని రవీంద్ర**

**సంపాదక వర్గం**

**ద్యావరిశెట్టి గంగాధర్**
ఉపాధ్యక్షులు, పరిపాలనా విభాగం

**వేముల మనోహర్,**
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక విభాగం

**యెలిగేటి రాజ్‌కుమార్**
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా విభాగం

**అల్లం నాగేశ్వరరావు**
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక విభాగం

**పిట్ల బాలక్రిష్ణ**
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా విభాగం

**బడుగు విశ్వనాథ్**
కోశాధికారి

**కటుకం గణేశ్**
ప్రజా సంబంధాల బాధ్యులు

**సంపాదక సహకారం**

**గాలి మురళీధర్**


**ఈ సంచికలో...**
మహాసభ కార్యక్రమవివరాలు, కవితలు, కథలు, వింతలు విశేషాలు, వ్యాసాలు... వార్తలు జోక్స్... కార్టూన్‌లు, ఇంకా ... మీకు నచ్చే, మీరు మెచ్చే, ఎన్నో ఫీచర్స్...

## చెప్పాలనుంది..



**అందరికీ నమస్కారం...!**

**ఇ**న్నాళ్ళకు మనమంతా ఎంతో కాలంగా ఎదిరిచూస్తున్న మహాసభ మరమ్మత్తుల పనులు ఆరంభమయ్యాయనీ చెప్పేందుకు సంతోషంగా ఉంది. ఇదంతా మీరంతా కలిసి అందించిన సహకారం, సమన్వయం వల్లే సాధ్యమయింది. తొందర్లోనే మీరు అందంగా ముస్తాబైన ఆంధ్రమహాసభను చూడబోతున్నారు.

మహాసభ ధర్మకర్తల మండలి, కార్యవర్గం, మహిళా సమితి, ప్రాపర్టి సబ్ కమిటి సభ్యుల నిరంతర కృషి, నిస్వార్థ భావన వల్ల మహాసభ మరమ్మత్తుల కార్యక్రమమే కాకుండా ఒక సహృదయ వాతావరణాన్ని ఏర్పాటు చేయగలుగుతున్నాం. గతంలో ఎదుర్కొన్న సమస్యల్ని అధిగమించగలుగుతున్నాం. అందరితో కలిసి, అందరిని కలుపుకొని పోవాలన్నదే మా లక్ష్యంగా పెట్టుకొని సాగుతున్నాం. మీ శుభాకాంక్షలు మాకు ఎల్లప్పుడూ అనివార్యమని సవినయంగా విన్నవించుకుంటున్నాం.

మహాసభ తరపున నిర్వహించిన విహార యాత్ర అద్భుతంగా కొనసాగింది. మహాసభ చరిత్రలో ఎన్నడూ రానంత మంది రావడమనేది అభినందనీయం. విహారయాత్రకు స్పందించినట్లుగానే ఆంధ్రమహాసభలో నిర్వహించే కార్యక్రమాల్లో కూడా మీరంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

దర్పణాన్ని క్రమంతప్పకుండా తీసుకురావాలనుకున్నప్పటికీ అప్పుడప్పుడు ఆలస్యం అవుతోంది. మీరు సహృదయతతో మన్నించాలనీ కోరుకుంటూ, ముమ్మందు రెగ్యులర్‌గా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తాం.

ధన్యవాదములతో...

**సంగం ఏక్‌నాథ్**
అధ్యక్షుడు


**యాపురం వెంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి

## రాద్ధాంతోపాఖ్యానం

సాహితీ దర్పణం

– ఏ.వి. అనంతరామ్

పరిణామ క్రమ మంత్రోపదేశం
తప్పుగా ఇచ్చాడు ఆ డార్విన‌య్య సిద్ధాంతి
మానవ జాతి ఒక్కటై
కీచులాడుతూ నన్ను రక్కినా సరే
తొణక్కుండా చెబుతున్నాడీ
అనంతయ్య రాద్ధాంతి...



ఏం పాపం చేసిందని
ఇంత అభాండాన్ని
మోస్తోంది ఇన్నాళ్ళూ
మాటపడిపోయిన ఆ కోతి...?

కోతి నుంచి పుట్టాడు
మానవుడూ అంటూ
కమ్మగా ఆ స్వర్గంలోనూ పాడినా
అది నిజం కాదమ్మా భానుమతీ..!

అనగనగా అప్పుడెప్పుడో
మనం ఈ నరకంలో లేనప్పుడు
ఇప్పుడున్న ఆ ఆడకోతి
అప్పుడూ ఇక్కడున్నప్పటి సంగతిది...

కనగాకనగా ఎప్పటికప్పుడు
ఆ ఆడకోతినే అతివగా చేసి
చెడ చెరిచింది 'మానుషంగా..'
కోతి నుంచి పుట్టని ఈ మగజాతి...

ఎంత గింజుకుందో ఆ ఆడకోతి
ఎలా వేడుకుందో ఆ మూగ కోతి
ఇప్పటికీ మాట నేర్వలేదు దాని సంతతి
మగాడితో అనుబంధాన్ని
పెంచుకున్న ఒక నాతి తప్పు...!!

❀❀❀

## సభ్యుల మనోగతం

### వందనాలు

ఆంధ్రమహాసభ నుండి వెలువడుతున్న దర్పణానికి వందనాలు. పరాయి రాష్ట్రంలో ఉంటున్న మాకు ఒక సపరివార పత్రిక చదివిన అనుభూతి కలుగుతోంది. ఈ పత్రికను ఇలాగే నడిపించాలనీ మనసారా కోరుకుంటూ సంపాదక వర్గానికి, ఆంధ్రమహాసభ కార్యవర్గానికి ధన్యవాదములు తెలుపుతున్నాను.

– నాగెళ్ళ దేవానంద్

### కవితలు బాగుంటున్నాయి

గత దర్పనం సంచికలో కవితలన్నీ బాగున్నాయి. ముఖ్యంగా గొండ్యాల రమేశ్, కట్టరాజు ఊశన్న, విజయదుర్గగారి కవితలు ఆకట్టుకున్నాయి. తోట సాంబశివరావుగారి కథ కూడా బాగుంది. ఆంధ్రమహాసభ కార్యక్రమాల్లో అప్పుడప్పుడు పాల్గొనలేకపోతున్నప్పటికీ కళ్ళకు కట్టినట్టు కార్యక్రమ వివరాలు మీరు అంచేస్తున్నందుకు మీకు కృతజ్ఞతలు. పత్రికను రెగ్యులర్‌గా తీసుకువస్తే సమగ్రంగా ఉంటుందని మనవి. అందరికీ అభినందనలు.

– అహ్మద్‌భాయ్ శేఖ్

### వ్యాసం నచ్చింది

మాకు సంగెవేని రవీంద్ర రచనలతో పరిచయం ఉంది. ఆయన రాసిన 'గతితార్కిక భౌతికవాద రచయిత' వ్యంగంగా ఉండీ నవ్వించినవ్పటికీ, లోతుగా ఆలోచింపచేసింది కూడా. రవీంద్రగారు సెటైర్‌గా రాసే కవితల్ని మేము ఆసక్తిగా చదువుతుంటాం. అదే కోవలో ఆయన రాసిన ఈ వ్యాసం కూడా మాకు బాగా నచ్చింది. ఆంధ్రమహాసభ సమాచారం తెలుసుకుంటున్నాం. దర్పణం ప్రతినెల రాకపోవడం మాకు నిరాశను కలిగిస్తోంది.

– కట్ట ఆశోక్

### ఐక్యత కోరుకోవాలి

ప్రస్తుతం మన సమాజంలో కులాలు, మతాల పేరుతో విద్వేషాలు చెలరేగడం మనం చూస్తూనే ఉన్నాం. భావవ్యక్తీకరణ పేరుతో విచ్చలవిడిగా, అరాజకంగా మాట్లాడడం వింటూనే ఉన్నాం. ఆర్యం గారు రాసిన 'ఎవరు ఎవరికి వ్యతిరేకం' ఎంతో బాగుంది. సోదరభావాన్ని పెంచే రచనలు రావాలి. అక్షరాలతోనే ఐక్యత సాధించవచ్చు. దేశంలో అయినా, మన ముంబయి తెలుగు సమాజంలోనైనా అక్షరాలే మనకు దారిచూపిస్తాయి. దర్పణం సంపాదక వర్గానికి అభినందనలు.

– మండల గురునాథ్

# ఆంధ్రమహాసభలో జరిగిన కార్యక్రమాల వివరాలు



★ **క్రికెట్ టీం విజయ భేరి**

ఆంధ్రమహాసభకు చెందిన క్రికెట్ టీం విజయ దుందుభి మోగిస్తోంది.

19 డిసెంబర్ 2015 నాడు ఆజాద్ మైదానంలో జరిగిన 20-20 ఓవర్ల ఏపీఎల్ మాస్టర్స్ ట్రోఫీ - 2015 టోర్నమెంట్‌లో ప్రత్యర్థి టీం జీపీటీ క్రికెట్ క్లబ్‌పై 8 వికెట్లతో ఘన విజయం సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' చిలుక వినాయక్.

22 ఫిబ్రవరి 2016 నాడు ఆజాద్ మైదానంలో జరిగిన 20-20 ఓవర్ల టోర్నమెంట్‌లో ప్రత్యర్థి టీం యంగ్ వరియర్స్ క్రికెట్ క్లబ్‌పై 10 వికెట్లతో ఘన విజయం సాధించిం ది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' చిలుక వినాయక్.

12 మార్చ్ 2016 నాడు ఆజాద్ మైదానంలో జరిగిన 20-20 ఓవర్ల టోర్నమెంట్‌లో ప్రత్యర్థి టీం కపిటల్ మిటియ క్రికెట్ క్లబ్‌పై 8 వికెట్లతో ఘన విజయం సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' గుండేటి ప్రశాంత్.

చిలుక వినాయక్ నేతృత్వంలోని దాసరి భాస్కర్ వైస్ ప్రెసిడెంట్‌గా, చిల్వేరి రమేశ్ వికెట్ కీపర్‌గా, శివరాత్రి వినాయక్, శివరాత్రి మారుతి, అడ్డగట్ల విశాల్, సరిమల్లె రాహుల్, గుండేటి ప్రశాంత్, తోట మధు, రచ్చ సాయి క్రిష్ణ, తోట రాజేశ్, తదితర క్రీడాకారులతో కూడిన టీం విజయఢంకా మోగించింది. అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రదాన కార్యదర్శి యాపురం వేంకటేశ్వర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాహిత్య, క్రీడా విభాగ సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ టుర్నమేంట్‌లో పాల్గొన్న క్రీడాకారుల్ని అభినందించారు.

---

★ **తేది: 21 డిసెంబర్, 2015**

**వైకుంఠ ఏకాదశి వేడుకలు**







శ్రీ వెంకటేశ్వర పూజా మందిరం ట్రస్ట్, బొంబాయి ఆంధ్రమహాసభ అండ్ జింఖానా వారి సంయుక్త అధ్వర్యంలో సోమవారం, తేది: 21.12.2015 నాడు ప్రాత:కాలం 3.30 గంటల నుండి ఉదయం 6.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి పంచోనిషత్ ద్వారా అభిషేకం మరియు ఉదయం 5.30 గంటలకు వైకుంఠ దర్శనం తర్వాత ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముంబయి నలువైపుల నుండి భక్తజనులు, ఆధ్యాత్మిక చింతనాపరులు భారీ సంఖ్యలో హాజరై ఆ దేవదేవుడి కృపాపాత్రులయ్యారు. ఈ కార్యక్రమానికి వేంకటేశ్వర పూజామందిరం ట్రస్టు కార్యదర్శి ఎస్వీ రామారావుగారు, సభ్యులు డి. కమలాకర్, జీహెచ్‌వి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## ★ తేది: 25 డిసెంబర్, 2015
## వాలీబాల్ గెలుచుకున్న ఆంధ్రమహాసభ జట్టు



ఆంధ్రమహాసభకు చెందిన వాలీబాల్ టీం విక్టరీ క్లబ్ టోర్నమెంట్ కప్‌ను కైవసం చేసుకుంది. శుక్రవారం, తేది: 25.12.2016 నాడు ఆంధ్రస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఆంధ్ర మహాసభ టీంతో పాటు లెక్సికన్, సీతారం, సహ్యాద్రి, డీసిల్వా, హెచ్ఎమ్ నానావటీ, బన్సీధర్ అగ్రవాల్, ఎస్‌పీపీయే స్కూళ్ళకు చెందిన టీంలు పాల్గొన్నాయి.

గురువారం ప్రారంభమైన ఈ పోటీలు ఎంతో ఉత్కంఠగా సాగాయి. చివరగా ఆంధ్రమహాసభ టీంతో పాటు బన్సీధర్ అగ్రవాల్ టీంలు ఫైనల్‌కు చేరుకోగా, ఫైనల్లో ఆంధ్రమహాసభ టీం అద్భుతంగా ఆడి ఘనవిజయం సాధించింది. ఆంధ్రమహాసభ టీంలో అర్సె మయూర్, మండల అక్షయ్, బొద్దుల రాజు, జిందం శ్రీకాంత్, చంద్రశేఖర్, కొమ్ము సిద్ధార్థ, సామలేటి ఆదిత్య, మనీష్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

కాగా, బాలికల పోటీల్లో ఆంధ్రమహాసభకు చెందిన టీం రెండవ స్థానానికే పరిమితమయింది. ఆంధ్రమహాసభ టీంకు వేణు కోచ్‌గా వ్యవహరించారు. విజేతలకు ఆంధ్రమహాసభ సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

---

## ★ తేది: 26 డిసెంబర్, 2015
## ఆచార్య డా॥ఎన్.గోపి గారికి జీవన సాఫల్య పురస్కారం



'సాహిత్యాన్ని సమాజాన్ని విడదీసి చూసేందుకు వీల్లేదనీ, సాహిత్యం సమాజానికి దిక్సూచి అయితే సమాజం సాహిత్యానికి ఇంధనం లాంటిదని' అన్నారు ఆచార్య డా॥ ఎన్.గోపి.

శనివారం ఆంధ్రమహాసభ తరపున తెలుగు సాహిత్యానికి డా॥గోపి చేసిన సేవలను పురస్కరించుకొని ఆంధ్రమహాసభ వారు ఆయనకు 'జీవన సాఫల్య పురస్కారాన్ని' ప్రదానం చేసిన సందర్భంగా మాట్లాడుతూ, 'సాహితీవేత్తలు నేలవిడిచి సాము చేయకూడదనీ, సమకాలీన అంశాలను సునిశితంగా పరిశీలించినప్పుడే గొప్ప సాహిత్యం వెలువడుతుందనీ, ముంబయిలో తెలుగు సాహిత్యం కొత్త పుంతలు పోతుందనీ, ఎందరో వర్ధమాన కవులు వెలుగులోకి వస్తున్నారనీ, ముంబయి నిర్మాతలు తెలుగువారే అయిన నేపథ్యంలో ముంబయిలోని తెలుగువారి జీవితాలపై ఇంకా ఎంతో సాహిత్యం వెలువడాల్సిన అవసరం ఉందనీ..' ఆయన అన్నారు.

తొలుత ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక శాసన సభ సభ్యులు కాళిదాస్ కోలంబ్‌కర్, పురస్కార గ్రహీత డా॥ఎన్.గోపి, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ధర్మకర్తల మండలి కార్యదర్శి అనుమల్ల రమేశ్, ఉపాధ్యక్షులు ధ్యావరిశెట్టి గంగాధర్, సంగెవేని రవీంద్ర, వేముల మనోహర్, ప్రముఖ రచయిత్రి తురగా జయశ్యామల, ప్రముఖ గాయని ద్విభాష్యం గిరిజ వేదికనలంకరించారు.



ఈ సందర్భంగా డా॥గోపి గురించి ప్రత్యేకంగా రూపొందించిన ఏవీని ప్రదర్శించారు. తెలుగు సాహిత్యానికి డా॥గోపి చేసిన సేవల్ని, ఆయన సాహితీ ప్రస్థానాన్ని సంగెవేని రవీంద్ర సభకు పరిచయం చేశారు. తదుపరి వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ముఖ్యఅతిథి చేతుల మీదుగా డా॥గోపికి 'జీవన సాఫల్య పురస్కారం'గా మెమెంటో, సన్మాన పత్రం, పుష్పగుచ్ఛం ప్రదానం చేశారు. ముఖ్యఅతిథి కాళిదాస్ కోలంబ్‌కర్ మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంతో పాటు విద్య, వైద్య రంగాల్లో ఆంధ్రమహాసభ చేస్తున్న సేవలు అభినందనీయమని, ఆంధ్రమహాసభ పునర్నిర్మాణానికి తనవంతుగా 10 లక్షల రూపాయలు విరాళంగా అందిస్తున్నాననీ' ప్రకటించారు. ఇదే వేదికపై డా॥గోపి రచించిన 'పురి విప్పిన ఊపిరి' కవితా సంపుటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కృతిని కొత్తపల్లి రమేశ్ బాబు దంపతులకు డా॥గోపి అంకితమిస్తూ తొలి ప్రతిని అందించారు.



## అలరించిన స్వరమాధురి 'ఆరాధన'

ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సంగీత సంస్థ స్వరమాధురి వారు నిర్వహించిన ఘంటసాల గానవిభావరి ఆరాధన సభికుల్ని ఎంతో ఆకట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన గాయకుడు శ్రీనివాస్ పాడిన ఘంటసాల పాటలు సభాసదుల్ని మంత్ర ముగ్ధుల్ని చేశాయి. శ్రీనివాస్‌తో పాటు శివప్రసాద్, అశ్విని కుమార్, ద్విభాష్యం గిరిజ, లక్ష్మీరమ, భావన, ప్రసూన, ఎస్వీఆర్ మూర్తి పాడిన పాటలు సభికులతో శెహబాస్ అనిపించుకున్నాయి. ఈ కార్యక్రమానికి నగరం నాలుగు వైపుల నుండి జనం భారీగా తరలివచ్చారు.

ఆంధ్రమహాసభ ధర్మకర్తలు మార్గం రాజ్‌పాల్, మర్రి జనార్ధన్, రాజ్‌గిరి అశోక్, నీలి నాగేశ్వర్‌రావు, కార్యవర్గానికి చెందిన పీఆర్వో కటుకం గణేశ్, సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, పిట్ల బాలక్రిష్ణ, సభ్యులు చిల్వేరి గోవర్ధన్, గాలి మురళీధర్, బొమ్మకంటి కైలాశ్, కస్తూరి హరిప్రసాద్, దంతాల పురుషోత్తం, బోగా సదానంద్, వాసాల గంగాధర్, కళ్యాణపు రవీందర్, తదితరులెందరో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావు వందన సమర్పణ గావించారు.










## ★ తేది: 31 డిసెంబర్, 2015
## మార్గశిర లక్ష్మీపూజ





ఆంధ్రమహాసభ ప్రాంగణంలో మహిళాశాఖ అధ్వర్యంలో గురువారం తేది: 31.12.2015 నాడు ఉదయం 11 గంటలకు 'మార్గశిర లక్ష్మీపూజా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

వేద పండితులు తాడూరి మోహన్‌గారి మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి పూజ రంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలతో పాటు దూరదూర ప్రాంతాలకు చెందిన వారు కూడా పిల్లాపాపలతో కలిసి హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుచుకొని అనుగ్రహప్రాప్తాన్ని పొందారు.

పూజానంతరం భక్తులందరికి అమ్మవారి ప్రసాదాన్ని, తాంబూలాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా శాఖ కార్యవర్గ సభ్యులతో పాటు మాజీ కార్యవర్గ సభ్యులు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ మహిళా శాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి జి.బాలామణి గార్లు ధన్యవాదములు తెలిపారు

## ★ తేది: 04.01.2016, సోమవారం
## పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం






సుదీర్ఘకాలంగా ఎదిరిచూస్తున్న ఆంధ్రమహాసభ నూతనీకరణ పనుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక శాసనసభ సభ్యులు కాళిదాస్ కొలంబ్‌కర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

తెలుగువారి స్వాభిమాన ప్రతీకగా వెలుగొందుతున్న ఆంధ్రమహాసభ చాలా కాలంగా మరమ్మత్తులకు నోచుకోనందువల్ల పలు చోట్ల శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో భారీ ఎత్తున మరమ్మత్తుల పనులు నిర్వహించాలని తీర్మానించారు.

ఇందుకోసం ధర్మకర్తల మండలి, కార్యవర్గం ఒక ప్రత్యేక కమిటీని నియమించి పూర్వపరాలను పరిశీలించి ఒక నివేదికను సమర్పించారు. దాని ప్రకారం బహిరంగ టెండర్లను ఆహ్వానించి 'మోనాలిసా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి మరమ్మత్తుల పనులను అప్పగించారు.

ఉదయం తొలుత స్థానిక కార్పోరేటర్ నైనా శెర్ పూజలు నిర్వహించారు. తదుపరి శాసన సభ సభ్యులు కాళిదాస్ కొలంబ్‌కర్ లాంఛనంగా నూతనీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శాసనసభ సభ్యులు, కార్పోరేటర్ నైనాశేర్, ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, కార్యదర్శి అనుమల్ల రమేశ్, అధ్యక్షులు ఏక్‌నాథ్ సంఘం, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ఏర్పాడు పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి, ప్రాపర్టీ సబ్ కమిటీ కార్యదర్శి కె. బాబురావు, మహిళాశాఖ కార్యదర్శి బాలామణి, నిర్మాణ సలహాదారుడు సాహూ తదితరులు వేదికను అలంకరించారు. తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా చైర్మెన్ పోతు రాజారాం మాట్లాడుతూ, 'గత ఆరునెలలుగా ఎన్నో సమావేశాలు నిర్వహించి ఎంతో పారదర్శికంగా నిర్మాణ పనులు ప్రక్రియను చేపట్టామనీ, తెలుగు వారు గర్వించే విధంగా ఆంధ్రమహాసభను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామనీ, ఈ బృహత్కార్యానికి శ్రేయోభివషులంతా సహకరించాలనీ...' కారారు.

మఖ్యఅతిథి కాళిదాస్ కొలంబ్‌కర్ మాట్లాడుతూ 'ఆంధ్రమహాసభతో తనకు అవినాభావ సంబంధం ఉందనీ, గతంలో కూడా ఆంధ్రమహాసభ అభివృద్ధిపనులకు తనవంతుగా సహకరించాననీ, ప్రస్తుత ప్రాజెక్టులో కూడా తనకు వీలైనంతగా సబకరించేందుకు సిద్ధంగా ఉన్నాననీ...' హామీ ఇచ్చారు. కార్పోరేటర్ నైనా శేర్ మాట్లాడుతూ, ఒక కార్పోరేటర్‌గా ఆంధ్రమహాసభకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయనీ... ప్రకటించారు.

పరిపూర్ణనందస్వామి ఆశీర్వచ సందేశాన్ని ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రమహాసభ ధర్మకర్తలు రజ్‌గిరి ఆశోక్, నీలి నాకేశ్వరరావు ఉపాధ్యక్షలు ద్వావరిశెట్టి గంగాధర్, సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ, కోశాధికారి బదుగు విస్వనాథ్, పీఆర్వో కటుకం గణేశ్, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి కైలాశ్, బోగా సదానంద్, కళ్యాణపు రవీంధ్ర, వాసాల గంగాధర్, డా॥ గుజ్జేటి గంగాధర్, డా॥ దంతాలు పురుషోత్తం, మహిళాశాఖ కార్యదర్శి బాలమణి, కే రత్నకుమారి, ఇ విజయలక్ష్మి, ఇ. ప్రియంవద, పూజా మందిరం ట్రస్ట్ చైర్మెన్ ఏఎస్‌క్రిష్ణప్రసాద్ లతో పాటు ఎందరో తెలుగు సంఘాల ప్రముఖులు హాజరయ్యారు.

ఉపాధ్యక్షులు సంగెవేని రవీంధ్ర వందన సమర్పణ చేసారు.

## ★ తేది: 06.01.2016, బుధవారం

## నూతన సంవత్సర వేడుకలు





కొత్త సంవత్సరం వస్తోందంటే ఎవరికైనా సంబరమే కదా...! కొత్త కొత్త ఆశలతో, ఆశయాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ముందు నుండే ఏర్పాట్లు చేసుకోవడంలో మునిగితేలుతారు. ఆంధ్ర మహాసభలో కూడా కొత్త సంవత్సర వేదకల్ని ఘనంగా నిర్వహించేందుకు మహిళా శాఖ ముందుకొచ్చింది.

తేది: 06.01.2016, బుధవారం నాడు ఉదయం పదకొండు గంటలకు 'వెల్‌కమ్ – 2016' పేరుతో వేడుకలు నిర్వహించారు. ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలకు తొలుత మహిళాశాఖ కార్యదర్శి జి.బాలామణి, ఉపాధ్యక్షురాలు బెహరా లలిత అందరికీ స్వాగతం పలికారు. ఆ తర్వాత నూతన సంవత్సర శుభాకాంక్షలందించారు.

తర్వాత హాజరైన మహిళలంతా ఆటపాటల్లో మునిగిపోయారు. అంతాక్షరి, తెలుగు క్విజ్, పువ్వుల మాలలు కట్టడం, తంబోలా గేమ్ లాంటి ఆటలతో, సరదాగా, చలోక్తులు పేల్చుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

అంతాక్షరిలో మొదటి బహుమతి కె.శ్రీలక్ష్మి, రెండవ బహుమతి వి.షర్మిల, మూడవ బహుమతి కె.సుజాతామూర్తి గెలుచుకున్నారు. పువ్వుల మాలలు కట్టడంలో మొదటి బహుమతి వి.సంగీత, రెండవ బహుమతి టి.లక్ష్మి గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. తర్వాత హౌజీ కూడా ఆడుకున్నారు.

ఈ వేడుకల్లో పాల్గొన్నవారందరికీ అల్పాహారం, తేనీరు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి జి.బాలామణి, సంయుక్త కార్యదర్శి టి.కరుణశ్రీ, కార్యవర్గ సభ్యులు కె.రత్నకుమారి, టి.అపరాజిత, అనిత చెట్టి, కె.సుజాతామూర్తి, టి.కమలకుమారి, ప్రియంవద, శ్యామలా రామ్మోహన్, ఇ.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమ చివరాంకంలో మహిళలందరూ పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలందించుకొని అభినందనలు తెలుపుకున్నారు.

## ★ తేది: 17.01.2016, ఆదివారం

## విహార యాత్ర



ఆంధ్రమహాసభలో అధ్వర్యంలో నిర్వహించిన వార్షిక విహారయాత్రలో సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం, తేది: 17.01.2016 నాడు ఉదయం 30 బస్సుల్లో ఆంధ్రమహాసభ సభ్యులే కాకుండా ఇతరులు కూడా విహారయాత్రకై నాలాసోపార ప్రాంతంలోని గ్రీన్‌హిల్స్ రిసార్టుకు చేరుకున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి దాదాపు 1500 మంది ఈ విహారయాత్రలో పాల్గొనడం విశేషంగా చెప్పుకున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు పిల్లాపాపలతో కలిసి ఈ విహారయాత్రలో పాల్గొన్నారు.

వచ్చిన వారందరికీ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆంధ్రమహాసభ వారు ఉదయం టీలు, టిఫిన్స్‌తో పాటు పగలు భోజనాలు కూడా ఏర్పాటు చేశారు. పిల్లలతో పాటు మహిళల కోసం వివిధ రకాల ఆటల, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. విహార యాత్రలో పాల్గొన్న వారిని ఆనందింపచేయడం కోసం, కాలక్షేపానికి హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా మధుబాపు శాస్త్రికి చెందిన బృందాన్ని రప్పించి ఆర్కెస్ట్రా కూడా ఏర్పాటు చేశారు.



మహిళా శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఈ విహార యాత్రలో ఇంత భారీ సంఖ్యలో సభ్యులు పాల్గొనడం ఇదే మొదటిసారనీ, ఇలాంటి ఐకమత్యమే ముంబయి తెలుగువారిలో





పెంపొందాలనీ కోరుకుంటున్నట్లు మహాసభ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ అన్నారు.

ముగింపు సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం మాట్లాడుతూ, 'ఒకవైపు ఆంధ్రమహాసభ మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టడంతో పాటు సభ్యులకు వినోదం, ఉత్సాహం కలిగించేందుకు ఈ విహారయాత్ర నిర్వహించామనీ, ఇలాగే ప్రతి కార్యక్రమంలో సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలనీ...' కోరారు. సమావేశానికి సమన్వయ కర్తగా ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ వ్యవహరించారు.

ఈ విహార యాత్రలో ధర్మకర్తల మండలి కార్యదర్శి అనుమల్ల రమేశ్, సభ్యులు మార్గం రాజ్‌పాల్, అశోక్ రాజ్‌గిరి, మద్రి జనార్ధన్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు వేముల మనోహర్, సాహిత్య,క్రీడా శాఖల ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, కోశాధికారి బడుగు విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శులు పిట్ల బాలక్రిష్ణ, యెలిగేటి రాజ్‌కుమార్, అల్లం నాగేశ్వరరావు, పిఆర్‌ఓ కటుకం గణేష్, కార్యవర్గ సభ్యులు మచ్చ సుజాత, గాలి మురళిధర్, చిలివేరి గోవర్ధన్, కస్తూరి హరిప్రసాద్, డా॥ గుజ్జేటి గంగాధర్, బొమ్మకంటి కైలశ్, డా॥ దంతాల పురుషోత్తం, గంజి గోవర్ధన్, బోగ సదానంద్, వాసాల గంగాధర్, గుడ్ల మనోహర్, కళ్యాణపు రవీందర్, పొన్న శ్రీనివాసులు, మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి బాలామణి, ఉపాధ్యక్షురాలు బహెర లలితా, సంయుక్త కార్యదర్శి టి. కరుణశ్రీ, శ్యామల రాంమోహన్, కె. రత్నకుమారి, టి. అపరాజిత మరియు శ్రీ వెంకటేశ్వర పూజా మందిర్ ట్రస్ట చైర్మన్ ఎ.ఎస్.ఆర్. క్రిష్ణప్రసాద్, కార్యదర్శి ఎస్.వి.రామరావు, డి. కమలాకర్ రావు మొదలైనవారు పాల్గొన్నారు.



---

★ **తేది: 26.01.2016.**

## గణతంత్ర దినోత్సవ వేడుకలు




**6**7వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఆంధ్రమహాసభలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆంధ్రమహాసభ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ పతాకావిష్కరణ చేసి భారత ప్రజలకు శుభాకాంక్షలందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో పటిష్టమైన రాజ్యాంగం అమలు కావడం వల్లే ప్రజాస్వామ్యం విజయవంతంగా కొనసాగుతోందనీ, రాజ్యాంగ నిర్మాత డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విశ్వదేశాలకే ఆదర్శమనీ, రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, అధికారాలతో పాటు మన బాధ్యతల్ని, కర్తవ్యాలను మనం సక్రమంగా నిర్వహించినప్పుడే మన దేశం ముందంజ వేస్తుందని...' అన్నారు.

తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ స్వాగతం పలికి అందరికీ శుభాకాంక్షలందించారు. ఈ కార్యక్రమానికి ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, కోశాధికారి బడుగు విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, ఏవీ నాగేశ్వరరావు, పిట్ల బాలక్రిష్ణ, పీఆర్వో కటుకం గణేశ్, కార్యవర్గ సభ్యులు గంజి గోవర్ధన్, కళ్యాణపు రవీందర్‌తో పాటు మహిళా శాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి బాలామణి, సభ్యురాలు అపరాజిత, వి.శ్యామలా రామ్మోహన్ తదితరులు హాజరయ్యారు.


ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్ వందన సమర్పణ గావించారు.

## పువ్వుల నవ్వులు

- పోలాప్రగడ రాజ్యలక్ష్మి
096181 26033

సూర్యోదయం వేళ
విరిసిన పువ్వులన్నీ
పక్కున నవ్వుతున్నాయి...
తొలిపొద్దులో వీచే
పిల్లగాలులూ
పరిమళాలు వెదజల్లుతున్నాయి...
రసజ్ఞుల గుండెలు
పులకరించకమానుతాయా?
ఈ సువాసనలు వెదజల్లే పూలన్నీ
గుసగుసలాడుతున్నాయి...

ఎందుకట..?
కొన్ని పూలురంగులు
పూయలేదనీ
రసజ్ఞతలేని మనుషుల్లాగా
ఇవి పూజకు పనికిరావనీ
చెప్పుకున్నాయి....
అది విన్న నిర్గంధ కుసుమంకు
మనసు చిన్నబోయింది
ఒకింత చింతబోయింది
అయినా...
నన్నిలా పుట్టించాడు
ఆ దేవుడని ఆవేదనతో
అరిచింది పాపం...!!



❀❀❀

★ **తేది: 06.02.2016, శనివారం.**

### త్యాగరాజ ఆరాధనోత్సవాలు




ఆంధ్రమహాసభ మహిళాశాఖ అధ్వర్యంలో శనివారం, తేది: 06.02.2016 రోజున సాయంత్రం 4 గంటలకు 'త్యాగరాజ ఆరాధనోత్సవాలు' ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని సంగీతాభిమానాన్ని చాటుకున్నారు. సభాప్రాంగణ మంతా త్యాగరాజ కీర్తనలు, పంచరత్నాలతో మారుమ్రోగింది. గురుమాతలు శ్రీమతి పద్మ త్యాగరాజు, జయంతి రమ, లక్ష్మీ రమ గార్లతో పాటు వారి శిష్యబృందం పంచరత్నాలు, కీర్తనలు వీణల విందుగా ఆలాపించి, భక్తిరస సముద్రంలో ఓలలాడించారు.

ఈ వేడుకల్లో మహిళా శాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి జి.బాలామణి, ఉపాధ్యక్షురాలు బెహరా లలిత, కార్యవర్గ సభ్యులు తాడెపల్లి కరుణశ్రీ, తాడేపల్లి అపరాజిత, శ్యామలా రామ్మోహన్, సుజాతామూర్తి, ప్రియంవద, కె.రత్న కుమారి, అనిత చెట్టి తదితరులతో పాటు మాజీ కార్యవర్గ సభ్యులెందరో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు మేఘమాల, బాలామణి ఆహుతులు, ఆహ్వానితులందరికీ ధన్యవాదములు తెలిపారు.






★ **తేది: 06 ఫిబ్రవరి, 2016, శనివారం.**

## ఆచార్యత్రయము - నృత్యరూపకం

శనివారం తేది 06.02.2016 సాయంత్రం 7.00 గంటలకు ఆంధ్రమహాసభలో నిర్వహించిన శ్రీమద్ రామానుజాచార్యుల వారు, శ్రీమద్ మనవాల మహామునివారు, శ్రీమద్ పెద్ద జీయర్ స్వామి వారు మానవ వికాసం కోసం చేసిన మహత్తర కార్యముల "శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి దివ్య మంగళా శాసనములు పొందిన "ఆచార్యత్రయము" నృత్యరూపకాన్ని, గత పదహారు సంవత్సరములుగా నృత్య శిక్షణ అందిస్తున్నా శ్రీమతి సముద్రాల మాధవీ రామానుజం విభావరి నాట్య అకాడమి అను సంస్థ ఎంతో మనోహరముగా ముగ్గురు ఆచార్యుల యొక్క జీవిత విశేషాలను సంక్షిప్తంగా భరతనాట్య నృత్య రూపకంతో సబికులకు వివరించారు. ఇట్టి కార్యక్రమము ముగ్గురు ఆచార్యుల జీవిత విశేషాలను కన్నులకు కట్టినట్టు ఎంతో అద్భుతంగా నృత్య ప్రదర్శనతో వచ్చిన సభికులను అకట్టుకున్నది.

తొలుత మహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. ముఖ్యఅతిథి శ్రీ ఆర్. నరోత్తం రెడ్డి, అధ్యక్షులు – సి.వా.వా. – ఎస్‌బీఐ తో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, అధ్యక్షులు సంగం ఎక్‌నాథ్, సాంస్కృతికశాఖ ఉపాధ్యక్షులు వేముల మనోహర్, శ్రీ వెంకటేశ్వర పూజా మందిరము ట్రస్టు చైర్మెన్ కృష్ణప్రసాద్, కార్యదర్శి ఎస్.వి.రామరావు, మహిళశాఖ అధ్యక్షురాలు మేఘమాల, సముద్రాల మాధవీ తదితరుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరిగింది. వేయి సంవత్సరాల క్రితం అనగా 1017వ సంవత్సరములో అవతరించిన శ్రీ భగవత్ రామానుజా చార్యుల గురించి మరియు శ్రీమాన్ మణవాళ మహామునుల గురించి మరియు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి ఆచార్యులైన శ్రీమన్ పెద్ద జీయర్ స్వామి వారి గురించి వివరిస్తుంది ఈ నృత్యరూపకం.

ఈ నృత్యరూపకం ఫిబ్రవరి 26, 2012వ సంవత్సరములో మొట్ట మొదటి సారిగా ప్రదర్శింప బడినది. దీనికి శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి తమ మంగళాశాసనములను అనుగ్రహించి ఈ నృత్యరూపకాన్ని 108 మార్లు ప్రపంచ వ్యాప్తంగా వివిధ వేదికలపైన ప్రదర్శించమని సూచించారు. స్వామి వారి సూచనను దైవాజ్ఞగా భావించి నాటి నుంచి శ్రీమతి సముద్రాల మధవీ రామానుజం ఉద్యమించారు. ఇప్పటి వరకు 88 ప్రదర్శనలు పూర్తి చేసుకున్నారు.







ప్రముఖ పుణ్యక్షేత్రములైన బద్రీనాథ్, రుషికేశ్, తిరుపతి, భద్రాచలం, సింహాచలం, శ్రీశైలం, అన్నవరం మొదలైన దివ్యక్షేత్రాలతో పాటుగా అమెరికాలో కూడా ఐదు ప్రదర్శనలు ఇవ్వటం జరిగినది. ఈ రోజు మహాసభలో ప్రదర్శించిన నృత్యరూపకం 89వ ప్రదర్శన.

అలాగే ఒక మహత్తర విషయాన్ని వివరించారు. హైదారాబాద్‌లోని శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి ఆశ్రమ సమీపంలో ఒక గొప్ప ఆవిష్కరణ జరగబోతోంది. 2017వ సంవత్సరములో శ్రీ భగవత్ రామానుజుల వారి సహస్రాబ్ధిని పురస్కరించుకొని శ్రీ భగవత్ రామానుజాల యొక్క లోహ ప్రతిమను శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి వారు ప్రతిష్టించబోతున్నారు. ఈ ప్రతిమ ఎత్తు 216 అగుడులు, యావత్ ప్రపంచములో కూర్చొని ఉండే ప్రతిమలలో ఇదే అత్యంత ఏత్తైనది కాబోతున్నది.

ఈ ప్రొజెక్ట్ విలువ 400 వందల కోట్ల రూపాయలు. శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి పిలుపు మేరకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులందరూ ఈ ప్రొజెక్ట్‌లో తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. శ్రీ భగవత్ రామానుజుల వారి లోహ ప్రతిమ పేరు 'సమతా మూర్తి' అని నామకరణం చేసినారు స్వామి వారు. ఈ ప్రతిమ హైదరాబాద్‌కే కాకుండా మన భారత దేశానికే గర్వకారణమై ప్రపంచంలోని నలుమూలలనుంచి భక్తులనాకర్షించే ఒక ధర్మస్థలిగా చిరకాలం నిలిచిపోతుంది అని నాట్యగురువులు శ్రీ సముద్రాల మాధవిగారు సభనుద్దేశించి చెప్పారు

ఈ కార్యక్రమంలో మహాసభ చైర్మెన్ పోతు రాజారాం, ధర్మకర్తల మండలి సభ్యులు రాజగిరి అశోక్, మర్రి జనార్ధన్, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, వేముల మనోహర్, సంగెవేని రవీంద్ర, కోశాధికారి బదుగు విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శులు పిట్ల బాలక్రిష్ణ, యెలిగేటి రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు బోగా సదానంద్, వాసాల గంగాధర్, మహిళశాఖ అధ్యక్షురాలు మేఘమాల మరియు కార్యదర్శి జి. బాలమణి గార్లతోపాటు స్థానిక తెలుగువారు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## అమ్మసేతిలో పాలబువ్వలా

- జి.విజయలక్ష్మి (జీవి)

అమ్మ సేతిలో పాలబువ్వలా
అమ్మపాడే జోల పాటలా
ఊసులాడుతున్నావు ఎన్నేలా
ఉరికురికి వస్తుండవ్ ఎన్నేలా

ఎంకి కొప్పులో ముద్దబంతిలా
ఎండిగిన్నెలో యెన్న ముద్దలా
మా ముంగిట్లో చామంతిలా యెన్నేలా
ముద్దుముద్దుగున్నవ్ ఎన్నేలా

నిండు గుండెలో పండు ఎన్నేలా
దొడ్డ కడలిలో చెందు ఎన్నేలా
ముచ్చట్లు చెబుతుండవ్ ఎన్నేలా
మది సంద్రాన్ని సిలికావే ఎన్నేలా

మా ఇంటి కొప్పులో ఎన్నేలా
మా కంటి పాపవే ఎన్నేలా
బాసలాడుతుండవ్ ఎన్నేలా
బంధమేనాటిదిది ఎన్నేలా

పసిబిడ్డ తొలి బోసినవ్వులా
నేలతల్లి కొత్త పంట నవ్వులా
సక్కసక్కాగున్నవ్ ఎన్నేలా
శతకోటి దండాలమ్మా ఎన్నేలా...!!



## మీకు తెలుసు కదా..!

**మ**హాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

### మీ భక్తి ప్రవృత్తుల కోసం..



**మ**హాసభ ప్రాంగణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

### మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం ఆరోగ్యవంతంగా ఉంటే ఆలోచనలు నాణ్యంగా ఉంటాయి. మంచి ఆలోచనల కోసం, గొప్ప జీవితం కోసం దేహారోగ్యం ఎంతో అవసరం. దేహారోగ్యం కోసం మహాసభలో ఉచిత యోగా క్లాసెస్‌తో పాటు జింఖానాలో వ్యాయామ పరికరాలెన్నో ఉన్నాయి. ప్రతి ఉదయం మీరు జింఖానాకు వచ్చి వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆటలు ఆడుకోవచ్చు.. ఆనందం పంచుకోవచ్చు.. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

### మీ విజ్ఞానం కోసం..



**పుస్తకం హస్త భూషణం** అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**

### మీ సంస్కృతి కోసం..



**క**ళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి ధృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపీఠం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది **మీకు తెలుసు కదా...!!**

★ **తేది: 21 ఫిబ్రవరి, 2016.**

## అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ వేడుకలు



దాదర్‌లోని ఆంధ్రమహాసభలో అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతినెల పౌర్ణమినాడు నిర్వహించే 'ఎన్నీల ముచ్చట్లు' కార్యక్రమంలో స్థానిక తెలుగు కవులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. జ్యోతిప్రజ్వలనానంతరం ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, కార్యదర్శి అనుమల్ల రమేశ్, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాహిత్య క్రీడాశాఖల ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర వేదికనలంకరించారు.

అంతర్జాతీయ భాషాదినోత్సవ ప్రాధాన్యత గురించి సంగెవేని రవీంద్ర సభకు వివరించారు. ప్రధాన కార్యదర్శి యాపురం మాట్లాడుతూ, తెలుగు సంఘాలు ముందుకు వస్తే వంద సంఘాలకు ఆంధ్ర మహాసభ తరఫున ఉచితంగా ముంబయి నుండి వెలువడే తెలుగు దినపత్రికల్ని అందించేందుక కృషి చేస్తామనీ.. ప్రకటించారు. పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్ మాట్లాడుతూ, సాహితీ కార్యక్రమాల నిర్వహణతో పాటు తెలుగు కోసం అన్ని రకాల తోడ్పాడు అందిస్తామనీ అన్నారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ మాట్లాడుతూ, ఆంధ్రమహాసభ తెలుగు సాహిత్యానికి మొదట్నుండి పెద్దపీట వేస్తోందనీ, దాంతో పాటే తెలుగు భాషావికాసానికి కూడా తమవంతు కృషి చేస్తుందని..' అన్నారు. సభకు అధ్యక్షత వహించిన పోతు రాజారాం మాట్లాడుతూ, 'తెలుగు భాష ప్రసారానికై మహాసభ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోందనీ, మున్ముందు కూడా సాహిత్య కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామనీ, అంతేగాకుండా ముంబయిలోని తెలుగు సంస్థలు తెలుగు భోదనా తరగతులు నిర్వహిస్తే అందుకు పూర్తిగా సహకరిస్తామనీ ..' అన్నారు.



ఈ కార్యక్రమంలో తెలుగు భాషా గురించి జిల్లా గోవర్ధన్, కోడూరి శ్రీనివాస్, గజం సుదర్శన్ తదితరులు ప్రసంగించారు. ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమంలో అంబల్ల జనార్ధన్, యెల్డి సుదర్శన్, గుర్రం శ్రీనివాస్, సుమాంజలి, జి.విజయలక్ష్మి, అక్కినపెల్లి దుర్గేశ్, గొండ్యాల రమేశ్, జి.శ్రీనివాస్, ఓ.సుబ్రహ్మణ్యం, నాగెళ్ళ దేవానంద్, కట్టరాజు ఊషన్న, కీసరి నర్సయ్య, గుర్రపు కిషన్, జి.రాజారామ్, గట్టు నర్సయ్య, గుర్రం బాలరాజు తదితరులు తమ కవితాపాఠాన్ని వినిపించారు.

తెలుగు యువకుడు బండారం రమేశ్ రాసిన 'లివ్ యువర్ డ్రీమ్స్' అనే ఇంగ్లీష్ పుస్తకాన్ని సభకు అధ్యక్షత వహించిన పోతు రాజారాం ఆవిష్కరించారు.

ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు, పోన్న శ్రీనివాస్, గంజి గోవర్ధన్, వాసాల గంగాధర్ తదితరులతో పాటు స్థానిక భాషాభిమానులెందరో పాల్గొన్నారు.

సాహిత్యవిభాగ సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ చేశారు.



## Gangadhar Pillamarapu

CM Club, MDRT(USA), & Empowered Agent

**Mob: 9004039150 / 9322218929**

Email - pginvestus@yahoo.com Tel.: 022-24913408

PG INVESTMENT SHOP

# I Can Help You !

☑ **Select your long time pending issues**

- ☐ Your Insurance policy Lapsed/ Surrender/ Maturity/Loan/ any Corrections
- ☐ Any Mediclaim issues Cashless/ Reimbursement/ Portability
- ☐ Insurance for Two & Four Wheelers
- ☐ Looking for New Passport or Renewal for Assistance
- ☐ Income Tax Filing Returns Employee/ Business
- ☐ New Pancard or Correction in Pan details etc.,
- ☐ Mutual Fund Redumption/ New Investment
- ☐ Any other requirement : Insurance, Investments & Tax related

***Offering Insurance & Investment Solutions***

| | | | |
|---|---|---|---|
|  Two & Four Wheeler | STAR | HDFC DEPOSITS | LIC भारतीय जीवन बीमा निगम LIFE INSURANCE CORPORATION OF INDIA Jeevan Rakshak |
| Insurance Cover | Take Care of Your Family Health | Safe, Secured, High Interest | Aam Aadhami Policy |
| LIC भारतीय जीवन बीमा निगम LIFE INSURANCE CORPORATION OF INDIA Jeevan Anand | SHRIRAM CHITS EMPOWERING PEOPLE THROUGH PROSPERITY |  |  |
| Jindagi Ke Saath Bhi, Jindagi Ke Baad Bhi.. | Chit Funds FD, Business Loans Life Insurance | New & Renewal Passport Assistance | Mutual Funds SIP & Lumpsum |

Advt

# కవి

– గుర్రం శ్రీనివాస్

అక్షర సముద్రం నుండి
ఆణిముత్యాలంటి నాలుగు పదాలు
పదిమందికి పంచేవాడే కవి...

బురదలో ఉంటూ
దురద లేకుండా
కుమ్మరి పురుగులా
బతికేవాడే కవి...

సాలె పురుగులా
నీటిపై ఈదుతూ
తడితగలకుండా
నడిచేవాడే కవి...



పది మంది
మంచికోరి
పది మాటలు
పంచేవాడే కవి...

ఏ సన్మానం కోరని
ఏ పొగడ్తలకు పొంగని
ఏ 'తంబ్'లు ఆశించని
అల్పిప్పులాంటి వాడు కవి...

కలం నుండి సిరా కాదు
రక్తాన్ని కూడా రంగరించి
కించపరిచేవాళ్ళను కూడా
పంచన చేర్చుకునేవాడే కవి...

నేను కవినైతే కాదు
కానీ
నీ ప్రేమాభిమానిని..!!

❀❀❀

★ తేది: 25.02.2016

## తెలుగు చెస్ విజేతకు సన్మానం



తేది 20.02.2016 నుండి 25.02.2016 వరకు ది బొంబాయి ఆంధ్ర మహాసభలో, ముంబయి సిటీ డిస్ట్రిక్ట్ చెస్ ఆసోసియేషన్ వారు నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ ఫైడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ – 2016 లో హైదరాబాద్ కు చెందిన ఇంటర్ నేషనల్ మాస్టర్ చక్రవర్తి రెడ్డి అతుల్ ధాహలే ను ఓడించి అంతిమ విజేతగా నిలిచారు.

ఈ టోర్నమెంట్‌లో మొత్తం 200 పై చిలుకు ఆల్ ఇండియా స్థాయి నుండి వచ్చిన చెస మాస్టర్స్ పాల్గొన్నారు.

వీరందరిని అధిగమించి మన తెలుగు యువకుడు మాస్టర్ చక్రవర్తి రెడ్డి విజేతగా నిలవడం మన తెలుగువారందరికీ గర్వకారణం. ఈ పోటీలు ముగిసినాకా క్రీడాకారులకు అభినందనలు తెలిపే వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేత చక్రవర్తి రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా శ్రీ సునిల్ తట్కరే, మాజీ మహారాష్ట్ర మంత్రివర్యులు , గౌరవ అతిథిగా ప్రసాద్ లాడ్, ముంబై గృహనిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ పాల్గొన్నారు.

ముంబయి సీటీ డిస్ట్రిక్ట్ చెస్ ఆసోసియేషన్ చెర్మెన్ గట్టుల బాలాజి, కార్యదర్శి పి.బి.భిలారే, సంయుక్త కార్యదర్శి గట్టుల నాగేష్, ఆంధ్రమహాసభ ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, కార్యదర్శి అనుమల్ల రమేష్, ఆధ్యక్షులు సంగం ఎక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వేంకటేశ్వర్, సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ, పీఆర్వో కటుకం గణేష్, కార్యవర్గ సభ్యులు మచ్చ సుజాత, బోగ సదానంద్ తదితరులు పాల్గొన్నారు.




ఆంధ్రమహాసభ మహిళశాఖ అధ్వర్యములో శనివారం తేది 12.03.2016 రోజున ఉదయం 11.00 గంటలకు అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఆకాశంలో సగంగా, మానవజాతి మనుగడకు మూలాధారంగా ఉంటూ మాతృమూర్తిగా, సోదరిగా, కూతురుగా పలు పాత్రలు పోషిస్తూ మగవాడి ఉనికికి ఆధారమైన మహిళలకు ధన్యవాదములు తెలుపుకుంటూ, వందనాభినందనలు అర్పించేందుకు అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న ఈ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవాలకు' భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముంబయి పరిసర ప్రాంతాల్లో ఆయా రంగాల్లో నిష్ణాతులైన కొందరు మహిళల్ని ఘనంగా సన్మానించారు. వీరిలో...

**శ్రీమతి వి. కోటేశ్వరమ్మ**
(ఐ.ఆర్.ఎస్), ఐ.టి. డిప్యూటి కమీషనర్,

**శ్రీమతి పి. బబిత, ప్రిన్సిపల్ –**
బాల్‌మోహన్ ఇంగ్లీషు మీడియం స్కూల్,

**శ్రీమతి టి. శశిరేఖ**
(బొడ్డుపల్లి కమలాదేవి మనవరాలు), సమాజ సేవిక,

**శ్రీమతి ఎమ్. రాధామోహన్,**
గురు నాట్యవిజ్ఞాన్ శాస్త్రీయ నాట్యం,

**శ్రీమతి వై.వి.ఎస్. లక్ష్మీరమ,**
సంగీత విద్వాంసురాలు ఉన్నారు.



. ముందుగా మహిళశాఖ కార్యదర్శి బాలామణి గారు సభకు స్వాగతం పలికారు. తర్వాత సన్మాన గ్రహీతలు, అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి బాలామణి చేతుల మీదుగా దీపప్రజ్వలన కావించారు.

ఈ వేడుకల్లో భాగంగా మహిళలు పలురకాలైన ఆటలు, పాటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ముందు గా శ్రీమతి లక్ష్మిమోహన్ గారు అత్తకోడళ్ళ మోనో యాక్షన్ చేసి అందరిని నవ్వించారు. అలాగే శ్రీమతి లక్ష్మీరమ గారు, శ్రీమతి పి.భారతలక్ష్మి గారు పాటలు పాడి వినిపించారు. పైన ఉదహరి ంచిన ఐదుగురు మహిళామణులను శాలువ, మొమెంటో, పుష్ప గుచ్ఛ ంతో ఘనంగా సన్మానించారు. . విచ్చేసిన మహిళలందరికీ మహిళశాఖవారు విందు భోజనము వడ్డించారు.

ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఉద్వేగంగా సాగిన ఈ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలందరికీ చిరుకానుకలతో అభినందించారు.

ఈ కార్యక్రమంలో మహిళశాఖ ఉపాధ్యక్షురాలు బెహరా లలిత, కార్యవర్గ సభ్యులు శ్యామలా రాంమోహన్, కె. రత్నకుమారి, టి.అపరాజిత, ఇ.విజయలక్ష్మి, ఇ. ప్రియంవద, అనిత చెట్టి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి బాలామణి వందన సమర్పణ గావించారు.

## ★ తేది: 13 మార్చి, 2016, ఆదివారం. ప్రొ॥ జయధీర్ తిరుమల్‌రావుగారితో చర్చాగోష్ఠి



ఆదివారం, 13 మార్చి, 2016 నాడు ఆంధ్రమహాసభలో ప్రముఖ రచయిత, చరిత్ర పరిశోధకుడు, విశ్లేషకుడు, ప్రొ॥ జయధీర్ తిరుమలరావుగారితో మహాసభ కార్యాలయంలో చర్చాగోష్ఠి, పోయెట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రొ॥తిరుమలరావుగారితో పాటు ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ జి.మనోజ గారు కూడా పాల్గొన్నారు.



ముందుగా ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ అతిథులకు స్వాగతం పలికారు. సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర ఇద్దరు ప్రొఫెసర్లను పరిచయం చేశారు. అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ చేతుల మీదుగా జయధీర్ తిరుమలరావుగారిని పుష్పగుచ్ఛంతో సత్కరించారు. మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి బాలమణి చేతుల మీదుగా ప్రొ॥ మనోజగారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర మాట్లాడుతూ, మహారాష్ట్ర ముఖ్యంగా ముంబయి పరిసర నగరాల్లో తెలుగువారు భాషాపరంగా, విద్యాపరంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి అతిథుల దృష్టికి తీసుకువచ్చారు.

ప్రొ॥ మనోజ మాట్లాడుతూ, 'భౌగోళికంగా తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయినప్పటికీ భాషాపరంగా మనమంతా తెలుగువాళ్ళమేననీ, తెలంగాణ ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో పుంఖానుపుంఖాలుగా ఉద్యమ సాహిత్యం వచ్చిందనీ, అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత సాహిత్యంలో ఒకరకమైన స్తబ్దత ఏర్పడిందని..' అన్నారు. 'పరాయి రాష్ట్రంలో ఉంటూ కూడా ఇక్కడ తెలుగు సాహిత్యం కోసం జరుగుతున్న కృషి, ప్రధానంగా ఆంధ్రమహాసభ చూపిస్తున్న చొరవ అభినందనీయమని..' ఆమె కొనియాడారు.

ప్రొ॥ జయధీర్ తిరుమల రావుగారు మాట్లాడుతూ, రాష్ట్రాలు రెండుగా విడిపోయినప్పటికీ ఇప్పటికీ సుదూర గ్రామీణ, ముఖ్యంగా గిరిజన, ఆదివాసీల జీవితాల్లో ఎలాంటి మార్పులు ఇంతవరకు రాలేదని...' అన్నారు. 'భాషను బతికుంచుకుంటుంది ఆ గిరిజన, ఆదివాసీ, సంచార జాతులేననీ, మనం మన జీవితాల్లో సాధిస్తున్న విజయాల ఫలితాలను వారికి కూడా అందించే ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఉందని...' అన్నారు.

'ముంబయి విశ్వవిద్యాలయంలో సింధీ, పార్సీ, మళయాల లాంటి భాషలకు కూడా విభాగాలున్నాయనీ, అయితే తెలుగుకు మాత్రం ఇంతవరకు ప్రత్యేక విభాగం లేకపోవడం వల్ల పరిశోధక విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయనీ..' అన్నారు. 'శనివారం నాడు తెరవే అధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందంతో మహారాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయం చాన్స్‌లర్‌తో సమావేశం జరిపి చర్చించామనీ, ఆయన వెంటనే స్పందించి ముంబయి విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ సంజయ్ దేశ్‌ముఖ్‌ని రాజ్‌భవన్‌కు ఆహ్వానించి ముంబయి యూనివర్సిటీలో తెలుగు విభాగం ప్రారంభించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారనీ..' తిరుమలరావుగారు తెలిపారు.

ముంబయిలోని కవులకు ఆయన కొన్ని సూచనలు కూడా చేశారు. సమకాలీన సమస్యలపై కవులు స్పందించాలనీ ఆయన సూచించారు.

ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, వేముల మనోహర్, కోశాధికారి బడుగు విశ్వనాథ్, సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ, యెలిగేటి రాజ్‌కుమార్, ఏవీ నాగేశ్వరరావు, పీఆర్‌వో కటుకం గణేశ్, మహిళాశాఖ అధ్యక్షురాలు మేఘమాల, కార్యదర్శి బాలామణి, కార్యవర్గ సభ్యులు గాలి మురళీధర్, డా॥గుజ్జేటి గంగాధర్, డా॥దంతాల పురుషోత్తం, గంజి గోవర్ధన్, చిల్వేరి గోవర్ధన్, కస్తూరి హరిప్రసాద్, బొమ్మకంటి కైలాశ్, బోగా సదానంద్, వాసాల గంగాధర్, కళ్యాణపు రవీంద్ర, పొన్న శ్రీనివాస్‌లతో పాటు సాహిత్యరంగానికి చెందిన యెల్లప్ప, యెల్ది సుదర్శన్ పద్మశాలి, నాగెళ్ళ దేవానంద్, గొండ్యాల రమేశ్, గుర్రపు కిషన్, గుర్రం శ్రీనివాస్, బండారం రమేశ్, అహ్మద్ షేక్, కీసరి నర్సయ్య, గూడ దేవేందర్, నీరటి భూమన్న, కట్ట అశోక్ తదితరులు పాల్గొన్నారు. సంయుక్త కార్యదర్శి పిట్ల బాలకృష్ణ వందన సమర్పణ చేశారు.

## గమ్యం దిశగా

- గూడ దేవేందర్

ఆశయాల సాధనలో
విజయాల శోధనలో
అపజయాల అనివార్యతలో
అవరోధాల సమరంలో
ఏ ఎత్తుకు ఎదిగినా
ఏ లోతుకు దిగజారినా
ఆత్మ నిగ్రహం కోల్పోక
వెలిగించుకో....
నీ జీవిత ఆశాదీపం
దారి తప్పక చేరుకో
నీ జీవిత గమ్యం...!



❀❀❀

## చీకటితో పోరాటం

- గొండ్యాల రమేశ్

నేను ప్రపంచాన్ని
వీక్షిస్తూనే ఉన్నా
నా కంట్లో వత్తులు వేసుకొని
మరీ పరీక్షిస్తున్నా...

నడుస్తున్న కాలాన్ని
గమనిస్తుంటే
ముంచుకొస్తున్న
ప్రళయాన్ని చూసి
నాలో ఏదో అల్లకల్లోలం...

ఆకాశమంతా
విస్తరించిన మేఘాలు
ఉరుములు మెరుపులతో
గర్జిస్తుంటే
ఆ మెరుపుల వెలుగుల్లో
నేను తీరం దారుల్ని
వెతుకుతున్నా...



జీవనదుల్లా పారే
ఆలోచన అలల్లో
నడిచిన వీరులు
ఒక్కొక్కరే అస్తమిస్తుంటే
దిగులు పడుతున్న
భూతల్లిని ఓదారుస్తూ ...
ఆదర్శాల పల్లకిని
భుజాన మోస్తూ ...
చిరుదీపం వెలుగునై
చీకటితో
తలపడుతూనే ఉంటా...
ఆశయాల జ్యోతుల్ని
వెలిగిస్తూనే ఉంటా...!!

(కామ్రేడ్ చలసాని ప్రసాద్ లోకాన్ని వదిలిపోయినప్పుడు...)

❀❀❀










ఆంధ్రమహాసభ ప్రాధాన్యతల్లో భాషా, సాహిత్యం, కళలు, విద్య, వైద్య తదితర అంశాలెన్నో ఉన్నాయి. మిగతా అంశాలతో పాటు ప్రస్తుతం ఈ హయాంలో విద్య, వైద్య రంగాలకు కూడా పెద్దపీట వేస్తున్న విషయం విదితమే...! విద్యార్థుల కోసం ఆర్థిక సహాయం చేయడానికి ప్రత్యేక కమిటీని నియమించి ఆ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

వైద్యరంగంలో ముంబయిలోని తెలుగు ప్రజలకు ఆంధ్రమహాసభ తరఫున వైద్యసేవలందించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆ కోవలోనే మార్చి 20 నాడు ముంబయిలోని తెలుగు వైద్యుల బృందంతో సమావేశం నిర్వహించారు. తెలుగు వైద్యులు తమవంతుగా ఎలాంటి సేవలందిస్తారు.. ఆంధ్రమహాసభ నుండి ఎలాంటి సహకారం కావాలనుకుంటున్నారు అనే ఎజెండా పై ఈ సమావేశం కొనసాగింది.


ఈ సమావేశానికి దాదాపు 60 మంది వివిధ రంగాల్లో నిష్ణాతులైన వైద్యులు హాజరయ్యారు. తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సమావేశానిక స్వాగతం పలికారు. గత ఆంధ్రమహాసభ ఎన్నికల సందర్భంగా వైద్యరంగంపై తప్పకుండా దృష్టి కేంద్రీకరిస్తామనీ చెప్పిన అంశం కూడా చర్చకు వచ్చింది. ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారంగారు కూడా వైద్యరంగం ద్వారా తెలుగు ప్రజలకు సేవలందించే అంశాన్ని నొక్కిచెప్పారు. సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర మాట్లాడుతూ, ముంబయిలో తెలుగు వైద్యులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారనీ, వారి సేవలు ఆంధ్రమహాసభ ద్వారా తెలుగు ప్రజలకు అందే అవకాశాన్ని పరిశీలించాలని అన్నారు.

అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ మాట్లాడుతూ, మహాసభ ద్వారా ఎన్నో సేవలందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామనీ, అందులో భాగంగానే ఈనాటి సమావేశాన్ని నిర్వహిస్తున్నామనీ అన్నారు.

వైద్య బృందం తరపున ముందుగా డా॥ తాటి నరహరి మాట్లాడుతూ, ఆంధ్రమహాసభ ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందిస్తే తమవంతు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామనీ.. అన్నారు. డా॥హెచ్.ఎల్. జంజిరాలా మాట్లాడుతూ, 'ముందుగా అవసరమైన యంత్రాల్ని సమకూర్చుకోవాలనీ, అనుకూల, ప్రతికూల అంశాలన్నింటిని కూలంకషంగా చర్చించిన తర్వాత ముందుకు సాగాలనీ, అయితే ఉచిత వైద్య శిబిరాల వంటివి అనవసరమనీ, వీటివల్ల ఎలాంటి ప్రయోజనం కలగక పోగా హాస్యాస్పదంగా మారుతున్నాయని..' అన్నారు.

డా॥తోట రఘు మాట్లాడుతూ, 'ఉచిత వైద్యశిబిరాల వంటి వల్ల ఎలాంటి ఫలితం లభించదనీ, ఆంధ్రమహాసభలో స్థలాభావం లేకపోయినప్పటికీ వైద్య పరీక్షల్లాంటివి నిర్వహించేందుక సరైన మెషినరీ లేదనీ, ముందు ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగించాలనీ...' అన్నారు.

ఈ సమావేశంలో డా॥ దూస కుమార్, డా॥ వడిగొప్పుల అశోక్, డా॥పూజా కృష్ణప్రసాద్, డా॥ ఉడుత శ్రీహరి, డా॥దంతాల పురుషోత్తం, డా॥ఓం ప్రకాశ్, డా॥ విజయ్ దాసరి, డా॥లలిత్ జంజిరాల, డా॥శోభ, డా॥గుజ్జేటి గంగాధర్, డా॥వీరబత్తిని చంద్రశేఖర్, డా॥ కోడం మధుకర్ తదితరులు ప్రసంగించి, తగిన సూచనలు, సలహాలు అందించారు. త్వరలోనే ఆంధ్రమహాసభలో క్యాన్సర్ డిటెక్షన్ క్యాంపు ఏర్పాటు చేస్తామనీ అధ్యక్షులు తెలిపారు. పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్ మాట్లాడుతూ, క్రీడలు, విద్య, వైద్య రంగానికి కూడా తగినంత ప్రాధాన్యత ఇస్తున్నామనీ అన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు బోగా సదానంద్, వాసాల గంగాధర్, కళ్యాణపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు. సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ చేశారు.



## మతం కాదు... హితం కావాలి

సాహితీ దర్పణం

\- గుండారి శ్రీనివాస్

కులమతాల పేరుతో గొడవలు
సమాజాన్ని విడదీసే అడ్డుగోడలు
వీటిని తొలిగించాలి...
మానవతను పెంచాలి...
విబేధాల పేరుతో
అందరితో కలువలేక
విడిపోతున్నారు కొందరు...
మతమేదైన మానవహితమే ముఖ్యమని
తెలుసుకోవాలి అందరు...
మనమంతా మనుషులం
ఇదొక్కటే పూర్తి నిజం
ఏ మతం నీడలో ఉన్నా
ఏముంది గర్వకారణం..
హితాన్ని సన్నిహితాన్ని మరిచిపోతే
మిగిలేది దారుణం...!
మతం ఒక నమ్మకం
మానవత్వమే మనిషికి
పునాది స్వర్గం...
ఏదీ పుట్టుకతో రాలేదు
దేన్నీ ఎవరూ తీసుకుపోలేరు
నీదీ నాదీ ఏదీ లేనప్పుడూ
మతం పేరుతో
మారణహోమాలెందుకు..
మనిషిని గుర్తించనప్పుడు
కులమతాల గొడవెందుకు..?
ఇష్టం లేకుంటే సహాయం
కష్టంగా చేయకు...
ఎదుటివ్యక్తికి అన్యాయంగా
నష్టం కలిగించకు..
మనిషికి దేవుడికి మధ్య మతం కాదు...
మానవత్వం ఉండాలి...
అది మనందరిలో నిండాలి...!!

❋❋❋

## ★ తేది: 21 మార్చి, 2016
## చదరంగం శిక్షణా తరగతులు






భాషా సాహిత్యాలతో పాటు కళలు, క్రీడల పరిరక్షణలో భాగంగా ఆంధ్రమహాసభ కార్యవర్గం క్రీడలను ప్రోత్సహించేందుకు తమవంతుగా కృషి చేస్తోంది. అందులో భాగంగానే ముంబయి జిల్లా చెస్ అసోషియేషన్ వారితో సంయుక్త అధ్వర్యంలో ఆదివారం నాడు చదరంగం శిక్షణాతరగతుల ను ప్రారంభించింది. ఈ చదరంగ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాటుంగా పోలీస్ స్టేషన్‌కు చెందిన సీనియర్ ఇన్స్‌పెక్టర్ బాలా సాహెబ్ కక్కడ్, గౌరవ అతిథిగా శివఛత్రపతి అవార్డు గ్రహీత లీలాధర్ చవాన్, ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ కోశాధికారి ఎల్.ఎన్.డోంగ్రే పాల్గొన్నారు.

తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. వేదికపై అతిథులతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, సాహిత్య, క్రీడల విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, మహిళాశాఖ అధ్యక్షులు మేఘమాల, కార్యదర్శి బాలామణి తదితరులు ఆసీనులయ్యారు. అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ మాట్లాడుతూ, 'ఆంధ్రమహాసభ క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడానికి సదా సిద్ధంగా ఉందనీ, వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, స్కేటింగ్, క్యారం తదితర క్రీడల శిక్షణా తరగతులు నిర్వహించడమే కాకుండా మన తెలుగు క్రీడాకారుల్ని పలు పోటీల్లోకి పంపిస్తున్నామనీ అన్నారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం మాట్లాడుతూ, 'చదరంగం అనేది బుద్ధిబలానికి సంబంధించిన ఆట అనీ, తెలుగు విద్యార్థులు ఈ శిక్షణా తరగతుల్లో ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ కోరారు. సాహిత్య క్రీడల ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర మాట్లాడుతూ, 'చదరంగం ఆట ఎత్తులతో కూడుకున్న క్రీడ అని, ఈ ఆటలో నిష్ణాతులైన వారు జీవితంలో కూడా గెలిచేందుకు అవకాశాలున్నాయనీ అన్నారు.

ముఖ్యఅతిథి బాలాసాహెబ్ కక్కడ్ మాట్లాడుతూ, ఈ శిక్షణా తరగతులు విజయవంతం కావాలనీ, ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలనీ శుభాకాంక్షల ందించారు. లీలాధర్ చవాన్ మాట్లాడుతూ, చదరంగం ఆట ప్రశస్తిని సభకు వివరించారు.



ఈ కార్యక్రమంలో ఆంధ్రమహాసభ ధర్మకర్తల మండలి కార్యదర్శి అనుమల్ల రమేశ్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ధ్యావరిశెట్టి గంగాధర్, సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ, కార్యవర్గ సభ్యులు బోగా సదానంద్, కళ్యాణపు రవీందర్ పాటు ముంబయి జిల్లా చెస్ అసోషియేషన్ సంయుక్త కార్యదర్శి గట్టుల దుర్గనాగేశ్, ప్రతినిధి సుధీర్‌తో పాటు తెలుగు ప్రముఖులెందరో హాజరయ్యారు.

సందర్భం

# మేధోపతనం

– సంగెవేని రవీంద్ర



నిజానికి 'భిన్నత్వంలో ఏకత్వం' అనేది మన దేశానికి వర్తించదు. ఇక్కడ ఏకత్వాన్ని చిన్నాభిన్నత్వం చేసే అపరమేధావులు, సమాజ విశ్లేషకులు అడుగడుగునా పుట్టగొడుగుల్లాగా కనిపిస్తారు. మెడలో 'నేను మేధావిని' అనే ఓ ప్లకార్డుని వ్రేలాడేసుకొని చిన్నచిన్న సామాజిక అంశాలను కూడా భూతద్దంలో చూస్తూ లబోదిబోమని గుండెలు బాదుకుంటారు. ఏదో భిన్నంగా కనిపించాలనే, వినిపించాలనే తహతహతో చిత్రవిచిత్రమైన వాదనల్ని తెరపైకి తెస్తుంటారు. పత్రికల్లో రాస్తుంటారు. చిరాకు పెట్టడం, ఇరుకున పెట్టడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. తిమ్మిని బొమ్మిని చేయడం బొమ్మిని తిమ్మిని చేయడం వీరికి బాగా అలవాటు.

'చెట్టు పచ్చగా ఉంది..' అని మనం అంటే 'పిచ్చిపిచ్చిగా మాట్లాడకు. చెట్టేంది... పచ్చగా ఉండడం ఏంది..? కనిపించడం లేదా.. కాండం ఎంత నల్లగా ఉందో..' అని విరుచుకుపడతారు.

'నేను చెట్టు పై భాగం గురించి మాట్లాడుతున్నాను..' అని మీరు నసుగుతూ అన్నారనుకొండి..

'వాట్ నాన్సెన్స్...! మీది బూర్జువా భావజాలం. కాండం లేకుండా పైన కొమ్మలు ఎలా వస్తాయండీ..? కాండం నల్లగా ఉన్నంత మాత్రానా దాన్ని పట్టించుకోకూడదా..? మీదంతా వితండవాదం. మీరు సమాజాన్ని సరైన దృష్టితో చూడడం లేదు. మీరు ప్రజల పక్షమో, పాలకపక్షమో తేల్చుకొండి...' అంటూ సవాల్ విసురుతారు.

'అయ్యా..! చెట్టు పచ్చగా ఉందని నేను యధాలాపంగా అన్న మాట వెనక ఇంత తతంగం ఉందనీ అమ్మతోడు నాకు తెలియదండి.. మీరన్నదే నిజం. చెట్టు నల్లగానే ఉంది..' అని తప్పించుకోవాలనుకుంటారేమో... అబ్బే..! ఆ పప్పులేం ఉడకవ్.

'అందితే చేతులు లేకుంటే కాళ్ళు పట్టుకునే రకం మీరు. ఇదంతా బూర్జువా వాదం.. ఇదంతా వర్ణవిభేదం.. ఇదంతా బడుగు బలహీన వర్గాల పట్ల శాపం..' అంటూ మేధావుల క్రోధం సాగుతూనే ఉంటుంది. అవాక్కు కావడమొక్కటే మీ దిక్కు... గతీనూ..!

అంతెందుకు..? మీరు జనసమ్మర్దం బాగా ఉన్న రోడ్డుపై పోతూపోతూ, అకస్మాత్తుగా ఒక చోట ఆగి ఆకాశం వైపు అలానే చూస్తూ ఉండిపొండి. కొందరు మిమ్మల్ని చూసి చూడకుండా వెళ్ళిపోతుంటారు. మరి కొందరేమో మీ పక్కన చేరి మీరు చూస్తున్న దిశగా ఆకాశం వైపు చూస్తుంటారు. పట్టీపట్టనట్టు వెళ్ళేవాళ్ళేమో సామాన్యులు. మీ పక్కన చేరిన వాళ్ళేమో మేధావులన్నమాట. క్షణాల్లోనే మీ చుట్టూ ఓ మంద చేరిపోతుంది. సందులో మందన్నట్టు మీకు వాళ్ళను మరింతా ఆట పట్టించాలనిపిస్తే.. అదే ఆకాశం వైపు చూస్తూ.. 'ఆహా..!ఎంత సుందర దృశ్యం. ఆకాశంలో ఆ సెలయేరు.. ఆ సెలయేరు పక్కన ఆ పర్ణశాల.. ఆ పర్ణశాల పక్కన ఆ అందమైన యువతులు.. ఆ యువతుల వెంట అందమైన పని మనుషులు.. ఓహో..! ఎంత సుందరం.. ఎంత సుందరం..' అని అనేయండి.

మీ మాటలు విన్న కొందరేమో, 'అవునవును..! ఎంత చక్కటి దృశ్యం చూసే అవకాశం మాకు లభించిందో...! వండర్...! మేం మా జీవితాల్లో మొదటిసారి ఆకాశంలో ఇలాంటి దృశ్యాన్ని చూస్తున్నాం...' అంటూ దగ్ధస్వరంలో ముగ్ధులవుతారు. వెంటనే అక్కడే ఉన్న మరో గ్రూపు... 'ఇది మరీ అన్యాయం. మీదంతా బ్రాహ్మణికల్ బూర్జువా వాదం. మీరతా మనువాదులు. ఆ ఆకాశంలో అందమైన కొందరు యువతులు కూర్చొని ఉంటే మరికొందరు పనిమనుషుల్లాగా ఎందుకుండాలి..? ఇది దోపిడి కాదా..? ఇది దౌర్జన్యం కాదా..? అంబేద్కర్ సిద్ధాంతాలకు వ్యతిరేకం కాదా..?



ఎస్సీ బీసీ మైనారిటీలంతా ఏకం కావాలి. హిందూత్వ అణిచివేతను అడ్డుకోవాలి..' అంటూ మీ కాలర్స్ పట్టుకుంటారు.

'అది కాదండీ...! అక్కడ ఆకాశంలో అలాంటి దృశ్యం ఏదీ లేదండీ..! మేమేదో సరదాగా ఆకాశం వైపు చూస్తూ అవాకులు చెవాకులు వాగామండీ.. దయచేసి మమ్మల్ని వదిలేయండి..' అంటూ మీరు వేడుకుంటారు. కానీ ఏం ప్రయోజనం ఉండదు. సామాన్య ప్రజలు తమదారిన తాము పోతూనే ఉంటారు. అందమైన 'ఆ దృశ్యాన్ని' చూసి 'తరించిన' కొంతమంది మేధావులు ఈ గలాటా చూసి 'మనకెందుకులే' అని తమకలవాటైన పలాయనత్వ డిప్పలోకి ముడుచుకుంటారు.

'అక్కడ దృశ్యం ఉందా లేదా అన్నది కాదు. ఆ అందమైన యువతులకు సేవ చేస్తున్న అనాథ అభాగ్య అమ్మాయిల గతేంది...? వాళ్ళు జీవితమంతా పనిమనుషుల్లాగే గడపాలా..? వాళ్ళకు మన రాజ్యాంగం వర్తించదా..? ఇది రాజ్యాంగాన్ని కాచివడబోసిన డా॥ బాబాసాహెబ్‌ను అవమానించడం కాదా...? ఇది ముందు తేలాలి. వివక్షను పాటించిన వారికి సరైన శిక్షపడాలి..' అంటూ మరింత భీష్మించుకుంటారు.

మీకేమో చమటలు పడుతుంటాయి.

ఈ గందరగోళాన్ని గమనించిన మరి కొంత మంది, 'రయ్ రయ్‌న రారండి.. కత్తులు కటార్లు నూరండి.. అన్యాయాన్ని తెగనరకండి... రావణుడిని చంపిన రాముడు నశించాలి...! ఈ మనువాద వ్యవస్థలో మనల్ని కనీసం మనుషులుగా కూడా గుర్తించని అగ్రవర్ణాలు నశించాలి...' అంటూ రెడీమేడ్ ప్లకార్డులను పట్టుకొని, వెనక వస్తున్న టెంపోలో రికార్డు చేసిన నినాదాల హోరులో అక్కడికి చేరుకుంటారు.

మరోవైపు నుండి ఇంకో గుంపు వస్తుంది. 'అసలు దేవుడే లేడు. ఈ హిందువాదులంతా దేశాన్ని కాషాయీకరణ చేస్తున్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇలాంటి హత్యల్ని మేం ఒప్పుకోం. ఈ హత్యకు ప్రతీకారం తీర్చుకుంటాం..' అంటూ భీకరంగా శపథం చేస్తుంటారు. మీరు ఒక్కసారిగా వణికిపోతారు.

'అయ్యయ్యో... ఇక్కడ హత్యలు వగైరా ఏవీ జరగలేదండీ..' అంటూ మీరు బతిమిలాడుకుంటారు.

'హత్య జరిగిందా లేదా అన్నది కాదు బ్రదర్... హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఈ మనువాద వ్యవస్థను మార్చాలి..' అంటారు.

'సరేనండీ...! మార్చేద్దాం. నేనూ కూడా మీతో వస్తాను..పదండి...' అంటారు మీరు అమాయకంగా..

'పద.. పద.. పదండి ముందుకు.. పదండి తోసుకు.. పోదాం పోదాం పైపైకి..' అంటూ ఊగిపోతుంటారు వాళ్ళు.

'నో..! కుదరదు.. తాడో పేడో తేలేవరకు ఎక్కడికీ కదలడానికి వీల్లేదు. ఈ శవరాజకీయాలతో బీసీ ఎస్సీ మైనారిటీలను అణగదొక్కాలనుకుంటున్న వారి ఆధిపత్య ధోరణి నశించేంత వరకు వెనుకంజ కానీ, ముందంజ కానీ వేసేది లేదు.. అది అంతే...!' అంటూ మరోవైపు నుండి ఇంకో మేధావుల గుంపు చేరుకుంటుంది.

'బాబుల్లారా..! ఇక్కడ హత్యలు లేవు.. శవ రాజకీయాలు లేవు. నేనేదో ఊరికే ఆకాశం వైపు చూస్తూంటే....' అంటూ మరోసారి సర్దిచెప్పాలనుకుంటారు.

'ముందు దృశ్యం అన్నారు.. హత్యలు చేశారు. శవ రాజకీయాలు చేశారు. ఇప్పుడేమో మళ్ళీ దృశ్యం అంటున్నారు. మిమ్మల్ని ఎట్లా నమ్మేది..? నమ్మకం పోగొట్టుకున్న మనుషులు మీరు. మీ విగ్రహారాధనను మేం ఖండిస్తున్నాం. వేల మంది దేవతల్ని పూజించే మీ రౌడీతనాన్ని మేం నిరసిస్తున్నాం. శాస్త్రీయత లేని మీ మతాన్ని మేం ధిక్కరిస్తున్నాం.. జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగాల్సిన మేధావుల్ని పసితనంలోనే మీరు చిదిమివేశారు. ఈ నిరంకుశ పాలన ఇకపై చెల్లదు..చెల్లదు..' అంటూ అక్కడే ఓ శిబిరం ఏర్పాటు చేసుకొని దీక్షలో కూర్చుంటారు.

ఈ శవాలేందో.. ఈ హత్యలేందో... ఈ మతాలేందో... ఈ విగ్రహారాధనలేందో.. ఈ వేలమంది దేవతలేందో.. ఏదీ అర్థం కాక మీరు మీ తల మీది జుత్తును బలంగా పీక్కుంటారు. పులి మీది పుట్రలా అప్పటికప్పుడే వార్తాపత్రికలు స్పెషల్ ఎడిషన్‌లు ప్రచురిస్తాయి.

అందులో సంపాదక మేధావులు చాలా గంభీరంగా... 'లౌకికవాదానికి కట్టుబడిన రాజ్యాంగ స్పూర్తిని కొందరు సాంప్రదాయవాదులు చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆనాడు హిట్లర్ చేసిన నరహత్యలకు భిన్నంగా ప్రవర్తించలేకపోతున్న మన పాలకుల ఆశయాలు సందేహాన్ని కలిగిస్తున్నాయి. ఏ వ్యవస్థ అయినా సమతాభావాన్ని, సోషలిజాన్ని పెంచిపోషించిననాడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. దశ్యాన్ని చూపించినట్లు నటించి ఆ దృశ్యం వెనక హత్యలు, శవరాజకీయాలు చేయాలనుకునే అగ్రవర్ణ అహంకారానికి అడ్డుకళ్ళం వేయకుంటే దేశం ముక్కలు ముక్కలు కావడం ఖాయం. కాషాయికరణ చేయాలనుకోవడం పాలకుల దూరదృష్టి హీనతకు నిదర్శనం. రెండు వేల సంవత్సరాలకు క్రితం ఆర్యులు, అనార్యుల మధ్య సాగిన విభేదాల ఫలితమే నేటి ఈ పరిణామం. ఈ దేశ మేధావులంతా మేల్కొంటేనే వ్యవస్థ రూపురేఖల్ని మార్చగలం. కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మంచివి కాదు. న్యాయవ్యవస్థపై మాకైతే విశ్వాసం ఉంది. కానీ, ఈ బూర్జువా వాదులు న్యాయవ్యవస్థకు చెదలు పట్టించే ప్రయత్నం చేస్తారు. యుగాండాలో జరిగింది అదే. అఫ్ఘనిస్థాన్‌లో జరిగింది అదే. సిరియాలో జరుగుతుంది కూడా అదే. ముందుగా సమస్య లోతుల్లోకి వెళ్ళి పరిశీలించాలి. ఎందుకు అక్కడ ఆకాశం కనిపించింది..? ఎందుకు అక్కడ దృశ్యం ఆవిష్కృతం అయింది..? దీని వెనక బడుగు బలహీన మైనారిటీలను అణిచివేసే కుట్ర ఏదైనా ఉందా..? అనే అంశాలపై దర్యాప్తు జరిపించి న్యాయం కలిగించాలనే కోరుతున్నాం..' అంటూ కట్టె విరక్కుండా, పాము చావకుండా.. అసలు ఎవడికీ ఏదీ అర్థం కాకుండా ఉన్న సొల్లంతా సంపాదకీయంలో రాసి పడేస్తారు.

అప్పటికే మీకు అర్థం అయివుంటుంది. మన దేశ మేధావులు ఎంత పవర్‌ఫుల్లో...! ఎంత ప్రొగ్రెసివ్వో..? ఎంత అభ్యుదయ ప్రగతిశీల గతితార్కిక భౌతికవాదులో..! అటూ ఇటూ చూసి మెల్లగా ఆ మంది సందుల్లో నుండి మీరు బయటకు జారుకుంటారు. కానీ అక్కడ ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు, ప్రముఖుల పర్యటనలు సాగుతూనే ఉంటాయి. రాజకీయ వేడి బొబ్బట్లు కాలుతూనే ఉంటాయి. తినేవాళ్ళు తింటూనే ఉంటారు. టీవీల్లో చర్చలు జోరుగా హుషారుగా జరుగుతూనే ఉంటాయి. దటీజ్ మన మేధావులు...!

ఇంకో ఓ మేధావి సోషల్ మీడియాలో నా 'ముఖపుస్తకం'లోకి చొరబడి ఓ కామెంట్ చేశాడు. 'అమెరికా ఉగ్రబాధితుడైన యాకుబ్ మెనన్, అగ్రవర్ణ అహంకారబాధితుడైన రోహిత్ అనే ఇద్దరు అమాయకుల్ని పొట్టన పెట్టుకున్న ఈ దేశ దాష్టీకాన్ని ఖండిస్తున్నాను..' అని. అది చదివి నాకైతే చెమటలు పట్టాయి. రోహిత్ సంగతి ఇంకా నలుగుతూనే ఉంది గనక దాన్ని కాసేపు పక్కన పెడితే, యాకూబ్ మెనన్ ఉగ్రబాధితుడట...! హవ్వ...! ఎంత గొప్ప ప్రోగ్రెసివ్ థింకింగండీ...! ఎంత గొప్ప అభ్యుదయ భావజాలమండీ...! తానో మేధావి...! అని తానే స్వయంగా చెప్పుకుంటాడు కూడా...!

మధ్యలో ఈ మనువాదమొకటి...! ఈ మనువెవ్వడో.. వాడు రాసిన మనుస్మృతి అనే పుస్తకం ఎక్కడుందో నాకైతే తెల్వదు. మీకేమైనా తెల్సా..? నేను నా అరశతాబ్ద జీవితంలో మనువు రాసిన పుస్తకాన్ని ఎక్కడా చూల్లేదు. నిన్ననే మా కాలనీ మీటింగ్‌లో 'మనువాదం గురించి మీకైమైనా తెలుసా..? మనుస్మృతి ఎవరైనా చదివారా..?' అని అడిగితే వంద శాతం మంది తెలియదనే చెప్పారు. ఎప్పుడో చచ్చిన మనువుని, ఎక్కడా లేని మనువాదాన్ని ఇంకా ఈ మన మేధావులు బతికించి ఉంచడం విచిత్రమే...!!


ఎవ్వడైతే ప్రతి విషయాన్ని వక్రీకరిస్తాడో వాడే మేధావి. ఎక్కువ వక్రీకరించిన వాడు పెద్ద మేధావి. వీళ్ళు రాజకీయాల్ని అసహ్యించుకుంటారు. కానీ రాజకీయ నాయకుల ప్రాపకం కోసం పాకులాడుతారు. వీళ్ళు అంబేద్కర్‌ను అభిమానించినట్లు నటిస్తారు. అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుక్షణం తూట్లు పొడుస్తుంటారు. రాజ్యాంగం గొప్పదని ఊదరగొడతారు. రాజ్యాంగ ప్రకారం ఇచ్చిన తీర్పుల్ని వ్యతిరేకిస్తారు.

మనదేశంలో వివక్షలు, అణిచివేతలు, అంటరానితనాలు, ఆధిపత్య ధోరణులు, అధికారమధాలు ఇంకా రాజ్యమేలుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. కానీ ఈ సీజనల్ మేధావి కప్పలు సమాజానికి ఒక దిశను చూపకుండా ఇప్పటికే అతలాకుతలమవుతున్న సమాజాన్ని మరింత చిందరవందరగా చేసేందుకు ప్రయత్నించడమే ఇక్కడ నిజమైన విషాదం..! ఇదంతా కేవలం తమ సూడో ఇంటలెక్చువాలిటీని ఎగ్జిబిట్ చేసుకునేందుకే చేయడం మరింత విషాదం...!!

అగ్రవర్ణాలు బాగానే ఉంటాయి. అధికారవర్గాలు అట్లాగే ఉంటాయి. ఈ మిడిమిడి మేధావుల రాతలు, చేతల వల్ల బడుగు బలహీన వర్గాలైన సబ్బండ కులాల మధ్యే చిచ్చురేగుతుంది. ఇది ఎంత మాత్రం స్వాగత యోగ్యంకాదు. నిజం చెప్పాలంటే మన దేశానికి ఉగ్రవాదంతో ఉన్న ప్రమాదం కంటే ఈ సూడో మేధావులతోనే ఎక్కువ ప్రమాదం.

మనమిప్పుడు ప్రమాదంలో ఉన్నాం మరి...!!

# ఉగాది పచ్చడి



## సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయతే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***

## ఆంధ్రమహాసభలో జరగబోయే కార్యక్రమాల వివరాలు



### ★ తేది: 8 ఏప్రిల్, 2016, శుక్రవారం - ఉగాది వేడుకలు

మరో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకబోతున్నాం. వెళ్ళిపోతున్న సంవత్సరం మనకు ఎన్నో తీపి చేదు జ్ఞాపకాలను వదిలిపోతోంది. ఎన్నో విజయాపజయాలను అందించి ఇక సెలవ్ అంటూ నిష్క్రమిస్తోంది. కాల చక్రం ఎవరి కోసమూ ఆగదు. కాలం ప్రత్యేకంగా ఎవరికీ ఏమీ ఇవ్వదు. కాలప్ర స్థానం కొనసాగుతున్నప్పుడు ఎవరికి సాధ్యమైంది వారు అందుకోవాలి తప్ప కాలం ప్రత్యేకంగా ఏదీ అందించదు. అయినా మనిషి ఆశాజీవి కదా..! రాబోయే ప్రతి ఉదయాన్ని ఆశావహంగా చూడడం మనిషి తత్వం.

కాల చక్రంలో మనతో పాటు ఓ సంవత్సర కాలం గడిపేందుకు శ్రీ దుర్ముఖి నామ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి మొదలవుతోంది. ఉగాది వేడుకలకు మనం కూడా సిద్ధం కావాలి కదా..! శ్రీ దుర్ముఖిని స్వాగతించాలి కదా...!

పరంపరానుగతంగా నిర్వహిస్తున్నట్లే ఆంధ్రమహాసభలో తేది:8 ఏప్రిల్, 2016 నాడు సాయంత్రం నుండి ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నాంజ

**సాయంత్రం. 5.30 గంటలకు పంచాంగ శ్రవణం**
- ◈ **పచ్చడి, బూరెలతో ఆత్మీయ ఆతిథ్యం**
- ◈ **సాంస్కృతిక కార్యక్రమాలు**
- ◈ **కవి సమ్మేళనం తదితర కార్యక్రమాలుంటాయి.**

ఈ నాటి సాహితీ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, రచయిత, సమీక్షకులు, కవిపోషకులు **దాస్యం సేనాధిపతిగారు** విచ్చేస్తున్నారు. కవిసమ్మేళనానికి కూడా వారే అధ్యక్షత వహిస్తారు.

**ఈసారి కవిసమ్మేళనంలో పాల్గొనే కవులకు పోటీ నిర్వహించి ముగ్గురిని ఎంపిక చేసి..**
- ◈ **మొదటి బహుమతిగా రూ॥లు 1001/- నగదు, మొమెంటో, శాలువా, పుష్పగుచ్ఛం,**
- ◈ **రెండవ బహుమతిగా రూ॥లు 751/- నగదు, మొమెంటో, శాలువా, పుష్పగుచ్ఛం,**
- ◈ **మూడవ బహుమతిగా రూ॥లు 501/- నగదు, మొమెంటో, శాలువా, పుష్పగుచ్ఛం**

అందించనున్నాం. అంతేగాక, కవి సమ్మేళనంలో పాల్గొనే కవులందరికీ గౌరవ పారితోషికంగా చిరునగదు, మొమెంటో, శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానం ఉంటుంది.

ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యులు ఈ పోటీలకు అనర్హులు. కవిపారితోషికానికి మాత్రమే అర్హులు.

**కవులుల ఈ సూచనల్ని పాటించాల్సి ఉంటుంది.**

- ☞ **కవితలు 40 పంక్తులకు మించి ఉండరాదు.**
- ☞ **బహుమతుల విషయంలో వాదోపవాదాలకు తావు లేదు.**
- ☞ **కవులు చదువబోయే కవితల్ని ఒక గంట ముందుగానే నిర్వాహకులకు అందించాలి.**
- ☞ **కవిత రాసి ఉన్న కాగితం పై కవిపేరుగానీ, ఫోన్ నంబర్‌గానీ ఉండకూడదు.**
- ☞ **ఆ వివరాలు వేరే కాగితంపై రాసి కవితతో జత చేసి నిర్వాహకులకు అందించాలి.**
- ☞ **కవి సమ్మేళనం ప్రారంభమైన తర్వాత పోటీ కవితలు స్వీకరించబడవు.**
- ☞ **కేవలం కవి సమ్మేళనంలో పాల్గొనే అవకాశం ఉంటుంది.**
- ☞ **విషయం ఏదైనా కావొచ్చు కానీ మతాలను, కులాలను, దైవాలను కించపరిచినట్లుండకూడదు.**

కవులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం.

# ఆంధ్రమహాసభ ద్వారా క్రీడలకు ప్రోత్సాహం.


ప్రస్తుత కార్యవర్గం ఆంధ్రమహాసభలో క్రీడలకు ఎంతో ప్రోత్సాహం అందిస్తోంది. పలు రకాల క్రీడలకు చెందిన జట్లను ఏర్పాటు చేసి ముంబయిలో తెలుగు క్రీడాకారులు వెలుగులోకి రావడానికి తగినంత కృషి చేస్తోంది.

## స్కేటింగ్



నేటి ఆధునిక ప్రపంచంలో స్కేటింగ్ విశ్వవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందుతోంది. అందుకనే మన పిల్లలకు, యువతకు కూడా స్కేటింగ్ నేర్పించాలనే సదుద్దేశంతో ఆంధ్రమహాసభ ప్రాంగణంలో స్కేటింగ్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నాం. నిపుణులైన టీచర్ల ద్వారా ఈ ట్రేనింగ్ కొనసాగుతోంది. ఎరేనా స్కేటింగ్ అకాడెమీ వారి సంయుక్త అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ స్కేటింగ్ తరగతులకు విద్యార్థులకు రూ॥ 850/- , ఆంధ్రమహాసభ జీవిత సభ్యులకు రూ॥ 350/- చొప్పున రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం రోజుల్లో సాయంత్రం 5 గం॥ల నుండి 7 గంటల వరకు ఈ తరగతులు నిర్వహిస్తారు.

## క్రికెట్:



నిజానికి మనదేశంలో క్రికెట్ అనేది ఒక మతంలాగా రూపాంతరం చెందింది. గల్లీ నుండి డిల్లీదాక ప్రతి చోట క్రికెట్ ఆడుతూ జనం కనిపిస్తారు. మైదానాల్లోనే కాకుండా పల్లెసీమల్లో పొలాల్లో కూడా రైతులు, వారి పిల్లలు క్రికెట్ ఆడుతుంటారు. ముంబయిలోని మన తెలుగు యువతకు క్రికెట్ రంగంలో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రమహాసభ క్రికెట్ టీంను ఏర్పాటు చేశాం.

మన ఆంధ్రమహాసభ క్రికెట్ టీం పలు టోర్నమెంటుల్లో ఆడి ఎన్నో పతకాలు కూడా గెలుపొందుతోంది. ఆంధ్రమహాసభ క్రికెట్ టీంకు కెప్టెన్‌గా చిలుక వినాయక్ వ్యవహరించడమే కాకుండా తన ఆల్‌రౌండ్ ప్రతిభతో ఎన్నో అవార్డులు, రివార్డులు పొందుతున్నారు. ఈ జట్టులో, దాసరి భాస్కర్, అల్లె ప్రవీణ్ కుమార్, తౌటి అఖిల్, శివరాత్రి వినాయక్, శివరాత్రి మారుతి, వంగ సిద్దేశ్వర్, వంగ విగ్నేశ్వర్, తోట మధు, అడ్డగట్ల విశాల్, అజయ్ శ్రీనివాస్, తోట రాజశ్రీ, రచ్చ సాయిక్రిష్ణ, శిరిపురం విజయ్‌కుమార్, యెల్డి అభిషేక్, సిల్వేరి సతీశ్, అడ్డగట్ల నైనేశ్, గుడ్ల కార్తీక్, జక్క కార్తీక్, చిల్వేరి రమేశ్, సిరిమల్ల రాహుల్ లాంటి యువకులు సభ్యులుగా ఉన్నారు. టీం కోఆర్డినేటర్‌గా బింగి సందీప్ వ్యవహరిస్తున్నారు.

## వాలీబాల్



వాలీబాల్ కోసం కూడా మన ఆంధ్రమహా సభ తరపున ఒక టీం వివిధ టోర్నమెంటుల్లో పాల్గొని పలు పతకాలు సాధిస్తోంది. యువతీ యువకులతో కూడిన ఈ వాలీబాల్ టీం మన మహాసభకు కీర్తిని తీసుకొస్తోంది. ఈ వాలీబాల్ టీంలో ఎమ్.వేణు, టి.సంజు, బి.రాజీవ్, డి.మంగేశ్, కె. సిద్ధార్థ్, బి.రితిక్, జె.శ్రీకాంత్, ఏ.చేతన్, డి.హితేశ్, పి.ప్రదీప్, డి.మనీష్, వి.సాయి, పి.ప్రశాంత్, ఎస్. ఆదిత్య, ఎ.మయూర్, బి.మహాలక్ష్మి లాంటివారు క్రీడాకారులుగా ఉన్నారు. ఆంధ్రమహాసభలో ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం వీరు ప్రాక్టీస్ చేస్తూ ముంబయిలో పలు టోర్నమెంటుల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

## చదరంగం



మార్చి 20 నాడు చదరంగం శిక్షణా తరగతుల్ని ఆంధ్రమహాసభలో ప్రారంభించారు. ప్రతిరోజూ సాయంత్రం ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. కొంత కాలం తర్వాత నెలకు రెండు మూడు జిల్లా స్థాయి టోర్నమెంటులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందుతున్నాయి. ఆసక్తి కలవారు ఆంధ్రమహాసభ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

## క్యారం



ఆంధ్రమహాసభ తరఫున ఒక క్యారం టీంను కూడా ఏర్పాటు చేశాం. ఈ టీంలో ఎంతో అనుభవం కలిగి వ్యక్తిగతంగా ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన క్రీడాకారులు చేరారు. వీరు మహారాష్ట్ర స్థాయిలో ఎక్కడ ఎలాంటి టోర్నమెంటులు జరిగిన మన మహాసభ తరఫున పాల్గొంటున్నారు. పలు పతకాలు సాధిస్తున్నారు. ఈ క్యారం జట్టులో శ్రీమల్ బాబూలాల్, దొంతుల సత్యనారాయణ, దేవెన్‌పల్లి జనార్ధన్, శేర్ల విజయ్, వేముల నారాయణ, కట్టా వాసుదేవ్, గాణేకర్ సురేశ్, బొజ్జ నిలేశ్ తదితర ప్రఖ్యాత ఆటగాళ్ళు ఉన్నారు.

## కబడ్డీ

ఆంధ్రమహాసభ తరఫున ఒక కబడ్డీ టీంను ఎంపిక చేసేందుకు ఇటీవలే సెలెక్షన్ పోటీలు నిర్వహించారు. దాదాపు 35 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ముంబయి కబడ్డీ అసోషియేషన్‌కు చెందిన కోచ్ ద్వారా ఈ ఎంపిక పోటీలు నిర్వహించి ప్రస్తుతానికి 15 మంది క్రీడాకారుల్ని ఎంపిక చేశారు. ఇంకా మరికొన్ని సెలెక్షన్ పోటీలు నిర్వహించి మరికొందరిని ఎంపిక చేసి చివరగా 15 మందితో టీం ఏర్పాటు చేస్తారు. ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలియచేయడానికి సంతోషిస్తున్నాం.







### బొంబాయి ఆంధ్రమహాసభ వారు

# ఆచార్య డా॥ఎన్.గోపిగారికి

## 'జీవన సాఫల్య పురస్కారం' ప్రదానం చేసిన సందర్భంగా...



తెలుగు కవిత్వంలో తనదైన వాణి, బాణి కలిగిన కవి ఆచార్య డా॥ ఎన్. గోపిగారు. విద్యార్థి దశలోనే 'తంగెడు పూలు' అనే కవితా సంపుటితో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన గోపిసార్ నేడు తెలుగు కవిత్వానికి పర్యాయపదంగా ఎదగడం వెనక అనితరసాధ్యమైన సామాజిక పరిశీలన, స్పందన ఎంతో వుంది. ఇప్పటి వరకు 49 గ్రంథాలను వెలువరించారు. ఒక్కొక్క కావ్యంలో ఒక్కొక్క విశిష్టత ఉంది. చక్కటి కవితా శిల్పం ఉంది. మనోహరమైన శైలీ విన్యాసం ఉంది.

వారి కలం స్పర్శించని అంశం అంటూ ఏదీ లేదు. ప్రకృతి వైపరీత్యాల నుండి సమకాలీన విపరీతాల వరకు, మారణహోమాల నుండి దారుణ సంఘటనల వరకు అన్ని అంశాలను వారు కవిత్వీకరించారు. మతాలను, ప్రపంచీకరణను, సామ్రాజ్యవాదాన్ని, మానవ సంబంధాలను, మనోభావాలను, కార్పోరేట్‌కల్చర్‌ను, ముఖ్యంగా పల్లెజీవితాలను, పల్లె కన్నీటిని గోపిగారు తన కవిత్వంలో హృద్యంగా ఒంపుకున్నారు.

ఉగ్రవాదం, మీడియా దుష్ప్రభావం, రైతన్నల, నేతన్నల ఆత్మహత్యలు లాంటి అంశాల పై గోపిగారు రాసిన కవిత్వం మనలో అవేశాన్ని కలిగిస్తాయి. గోపిగారు ఏ సమస్యనైన ధిక్కారంగా చూపించారు కానీ దుర్భావనతో కాదు. గోపిగారి కవిత్వంలో అద్భుతమైన తాత్వికత మనకు కనిపిస్తుంది. గోపిగారి కవిత్వ వస్తు విస్తారతకు హద్దులు లేవు.

గోపిగారు పడుకున్నా, భోంచేస్తున్నా, ప్రయాణిస్తున్నా కవిత్వాన్ని కప్పుకునే ఉంటారు. కవిత్వానికి దూరంగా ఉన్న గోపిగారిని ఊహించుకోలేం. ఆ మధ్య ముంబయి వచ్చినప్పుడు ఎలిఫెంటా గుహలకు వెళ్ళారు. ఉదయం వెళ్ళి, సాయంత్రం వచ్చిన గోపిగారి చేతిలో ఒక యాభైనానీలు ఉండడం ఆశ్చర్యకరం...!

నాక్కొంచం / ప్రయాణమివ్వు / నీకో అపురూపమైన / జీవన పద్యాన్నిస్తాను ' అంటారు గోపిగారు. ఇది అనితరసాధ్యమైన పని.

అంతేగాకుండా, గోపిగారు గొప్ప కాలిక స్పృహ ఉన్న కవి. కాలిక చైతన్యం వారి ప్రతి కవితలో తొణికిసలాడుతుంది. కాలపత్రం మీద / కాలాతీత సిరాతో రాసినప్పుడు / ఏర్పడిన చిత్రం పేరు / మనిషి... అనడంలోనే గోపిగారి కాలిక స్పృహ ఏమిటో మనకు తెలుస్తుంది.

గోపీగారు నిత్యచైతన్యవంతమైన కవి. ఎప్పటికప్పుడు తనకు తాను రీచార్జి చేసుకోవడం వల్ల గోపీగారి కవిత్వంలో ఏదో తెలియని తాజాదనం మనల్ని అబ్బురపరుస్తుంది. గోపీగారిని ఏ కాలం కూడా కమ్మేయలేకపోయింది. సమకాలీనత గోపిగారి కవిత్వంలోని విశిష్టత.

గోపిగారు పల్లెకవి. పల్లెతనంలోని అమాయకత్వాన్ని, సొక్కమైన మనస్సుని ఇంకా తనలో మిగుల్చుకున్న కవి. గోపిగారి తంగెడు పూలు సంపుటిలో ఆ తంగెడుపూల గురించి ఒక కవిత ఉంది. పొంగిన విచారాన్ని / దిగమింగిన పూలు / పేద పూలు / పేదల పూలు.. ' అంటారు.

గోపీగారు గొప్ప సామాజిక స్పృహ ఉన్న కవి. వర్గ వైరుధ్యాల్ని యువకుడిగా ఉన్నప్పుడే అనుభవించిన వారు. ధిక్కరించిన వారు. పల్లెలో పటేళ్ళ దౌర్జన్యాల గురించి రాస్తూ, చెట్టు కొట్టరా ఎంకా కట్టెగొట్టు / పటేలింట్ల పులావండుతుండ్రు / గడ్డి గొయ్యే గౌరీ మోపు గట్టు / పటేలోల్ల కొత్త బర్రె ఈనింది / కల్లుగియ్యరా రాములూ బుడ్డినింపు / పటేలింట్ల పట్నం సుట్టాల్ దిగిండ్రూ../ అని.

గోపిగారు ఎంత ఎత్తుకు ఎదిగినా మనలాంటి సామాన్యుల సోపతోడే. మనలాగే బతికెటోడే. డప్పు అనే కవితలో

కొమురయ్య డప్పు / కొమురయ్య చెప్పు / ఇవే మా బాల్యం / ఇప్పటికీ మాకమూల్యం  అంటారు. అసలు విషయం దాని తర్వాత ఉంది. అమ్మో..! ఈ చప్పుడు మునుపటిలా లేదు/ నిశ్శబ్దం పగుళ్ళలో నులివెచ్చని శ్వాసలు / కొమురయ్య కొమురెల్లి మల్లన్నలా ఉన్నాడు / ఇకముందు కొమురయ్య డప్పు / బుల్లి కొమురయ్య భవితవ్యాన్ని కాపాడుతుంది ..కాబోలు. అంటాడు.

పద్మశాలీల జీవితాల గురించి రాస్తూ, ఓ రాజయ్య కథ అనే కవితలో...  కళ్ళలోంచి ఎన్ని నదులు కారిపొయ్యాయో / అతని భుజమ్మీద ఆ నేత రుమాలుకెరుక / లోకాన్ని జలతారు ముసుగుల్తో కప్పిన వాడికి / పిర్రల మీద దోతి చిరుగులెందుకున్నాయో కూడా మనకు తెలుసు.. అంటాడు.

అమ్మ గురించి గోపీసార్ అద్భుతమైన కవిత్వం రాశారు. భ్రష్టుడా / అమ్మ రుణం తీరదు / అమ్మకు అమ్మవై పుడితే తప్ప / అమ్మ ఓ పట్టాన చావదు / కాలుతున్న కాష్టం లోంచి / వెలుగులు ప్రసారం చేస్తుంది ' అంటూ అమ్మకున్న ప్రేమ ఆకాశానికెక్కడిది అని అమ్మముందు ఆకాశాన్ని మరుగుజ్జుని చేస్తారు.

గోపీగారిలో అమ్మలాంటి ఒక తండ్రి హృదయం ఉంది. పిడుగుపాటుగా వారి అమ్మాయి ఈ లోకాన్ని విడిచిపోయినప్పుడు ఆ తండ్రిలోని తల్లి కవిత్వంగా మారి దు:ఖసాగరమై ఉప్పొంగింది. **కలలా వచ్చింది / పీడకలలా వెళ్ళిపోయింది / అలలా వచ్చింది / పెను తుఫానై తాకింది / సెలవంటూ చెప్పకుండానే / గొడుగులేని దు:ఖంలో వదిలిపోయింది / మరపురాని కొలిమిలా మిగిలిపోయింది / ఎందుకో తనకీ లోకం నచ్చలేదు / ఎందుకో ఈ పువ్వుల్ని తాను మెచ్చలేదు /**

**తనపాల నవ్వుల వెనక / దీపాల కన్నుల లోతుల్లో / ఒక అంతర్ముఖి కాపురముందని తెలియదు / విజయాలే కాదు / వైఫల్యాలు కూడా జీవితంలో భాగమని నేర్పనందుకు / అనుభవించు నాన్నా అని / నిర్ధాక్షిణ్యంగా శిక్షించి పోయింది / మృత్యువని తెలియని మృత్యువుతో / అలుపులేకుండా పోరాడింది / చావుని చంపాలనీ ప్రయత్నించి / చావునే వరించింది / క్షణక్షణాల ముళ్ళ మంచం మీద / ఆకాశాన్ని గుండెల మీద మోపి వెళ్ళిపోయింది / తనకు తెలియదు / తన మరణం క్షణమైతే / మా మరణం క్షణక్షణమని /** ఇంతటి ఆర్ద్రత తల్లిగుండె కలిగిన తండ్రికే సాధ్యం. అది కవికే సాధ్యం.

గోపిగారి గుండెల్లో తడి మాత్రమేకాదు. అక్షరాల్లో నిప్పులు కూడా ఉన్నాయి. అక్షరాల్లో దగ్ధమయ్యే కవి వారు. స్వాభిమానం, ఆత్మవిశ్వాసం వారి మరో పేరు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఆత్మాభిమానాన్ని ఆభరణంగా ధరించారు. కవచంగా మార్చుకున్నారు. ఒక కవితలో అంటారు. **చిన్నప్పుడు / మా అయ్య జెప్పుండే / అయ్యా...! / తిండి తిన్నా తినకున్నా / తిట్లు మాత్రం తినొద్దని../**

గోపీగారి కవితల్లో వ్యక్తిగతంగా నాకు బాగా నచ్చే అంశం.. కవితకు వారిచ్చే ముగింపు. ఆ ముగింపు మనకు ఒక్కోసారి ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, హర్షాణ్ణి, అప్పుడప్పుడు ఊహించని షాక్‌ను కలిగిస్తాయి.

రేకుపెట్టె అంటే మన సందూకు అన్నమాట. దానిపై ఒక అద్భుతమైన కవిత రాశారు గోపిగారు. కవితకు ముగింపు చూడండి. **అరే బుడ్డోడా../ దాని మీదెక్కి తొక్కకురా / నా గుండె నలిగిపోతుంది / అందుకనే కాదు / ఆ సందుకలోని ఉత్తరాల్లో / నిప్పుకణికలున్నాయిరా / నీ బుజ్జి కాళ్ళు కాలుతాయి నాన్నా / దిగు..** ఎంత చక్కటి భావోద్వేగం...

మట్టి చిత్రాలు అనే కవితలో వరంగల్ నుండి భోనగిరి వరకు చేసిన బస్సు ప్రయాణాన్ని గురించి రాస్తూ, **వరంగల్ నుండి భోనగిరికి వస్తుంటే / పిన్నీసులు పెట్టుకున్న / నా చిన్నప్పటి చెప్పులు దొరికాయి..** వాహ్.. పేదరికంలో మగ్గిన బాల్యంలో చెప్పులు తెగిపోయినప్పుడు వాటికి పిన్నీసులు పెట్టుకున్న జ్ఞాపకాల్ని ఎంత చక్కగా చెప్పారో...!

**తెలంగాణ** అనే కవితలో **చూపులకున్న రంగులను / కసిదీరా శపిస్తున్నాను / గుడ్డితనంతో సహా/ జెండాల రెపరెపలూ / తుపాకుల పటపటలూ / కాంట్రాక్టర్లూ / కామాంధులూ / కందకావరంతో / వొళ్ళెరుగనీ దుశ్శాసనాలు / గుండెలు మూసుకున్న తలుపుల మీద / కాండ్రించి ఉమ్మేస్తున్నాను / స్పందనలతో సహా.../** ఇంతకంటే ధిక్కార స్వరం ఏముంటుంది..?

**పురుష సూక్తం** అనే కవితలో భార్యను గురించి అల్లిన కవిత్వానికి చక్కని ముగింపునిస్తారు. ఏమంటారంటే, **లాభం లేదు / నేను సగమైతే తప్పు / మిగతా సగం నా చేతికందదు..** అంతేకదా.. పురుషునిలో సగభాగం ఆడదైదే మిగతా సగం మనం కాకుండానే ఆ సగం మనకెలా అందుతుంది...?

అంగి అనే కవితలో.. **ఇవాల నా అంగీ / కొయ్యకు వేలాడు తున్న సందేశంలా ఉంది/ చినిగిన రంధ్రాలు జీవన గవాక్షాలుగా మారి / ఏదో దర్శనం వైపు లాగుతున్నాయి / అవును .. దేనికైనా / ప్రాసంగికతే ఒక సార్థకత / అస్తిత్వ ప్రకాశం దాని ముగియని కథ ..** అంటారు.

## యువత మేలుకో

సాహితీ దర్పణం

**- నాగెళ్ళ దేవానంద్**

ఎవరి కోసం ఈ ఆరాటం
ఎవరి కోసం ఈ పోరాటం
చెవిటి ముందు శంఖం ఊదినట్లు
ఒక గొర్రెతో మిగతా గొర్రెలు
గోతిలో దూకినట్టుందే
ఈ జనాల కోసమా..
జీవచ్ఛవాల కోసమా...?

'వెనక' నుండి ఒక అడుగు
ముందుకు పడకముందే
'అగ్ర'అడుగులు తొక్కేస్తుంటే...
శక్తియుక్తులు పీల్చి రక్కేస్తుంటే
రక్షణ ఏదీ.. సంరక్షణ ఏది...?

జాతి పోరాటానికి
నాంధి పలికింది కొందరు
జాతి సంపదను
దోచుకునేది మరికొందరు
మధ్యలో పావులుగా మారేది
బడుగు బలహీనులు...

నిలబడి మాట్లాడితే దేశద్రోహం
నేలకింది పందికొక్కులా
దాచుకుంటే దోచుకుంటే
దేశభక్తుడా...? ఇదెక్కడి న్యాయం..?
యువతా...!
ఇకనైనా మేలుకో...

వాడైతేనేం ... వీడైతేనేం
అందరూ ఒక్కటే..
దొందులు దొందులే..
అందరితో ఏముంది
ముందర నువ్వు మేలుకో
జాతి పతాకను అందుకో...!!

❀❀❀

చినిగిన అంగీలో జీవన తాత్వికతను మేళవింపు చేయడం వెనక గొప్ప కవితాహృదయం ఉండి తీరాలి. అది గోపిగారిలో పుష్కలంగా ఉంది.

**స్వీయ** అనే కవితలో **నేను గూడును కాదు గానీ / నాలో ఏదో పక్షి / రెక్కలు విప్పుకుంటున్న సవ్వడి / అది బయటకు వచ్చి / ఆకాశంలో ఎగిరినప్పుడు /నేను అనంతంగా విస్తరిస్తాను / జీవితం వినా మృత్యువుకు విలువ లేదు / చప్పుడు చేయ్యకండి మిత్రులారా / కాసేపు అన్వేషణకు కూర్చుంటాను..** ఎంత గొప్ప మార్మికత ఉందీ కవితలో..? రెక్కలు విప్పుకునే పక్షి జీవితమైనా కావొచ్చు... మృత్యువైన కావొచ్చు. ఏదైతేనేం..! తన అన్వేషణ మాత్రం కొనసాగుతూనే ఉంటుంది.

**దారం** అనే కవితకు ఒక గొప్ప ముగింపునిస్తారు గోపిగారు. **అన్నట్లు / అమ్మ చేతిలోని దారం / సూదివైపు కదిలే అనురాగం / విడిపోతున్న మనుషులను / చూపులతో కుట్టే మమకారం..** అంటూ .. చిన్నప్పుడు చినిగిన దుస్తుల్ని సూదీ దారంతో కుట్టే అమ్మ చిత్రం మన జ్ఞాపకాల్లో ఇంకా పదిలంగానే ఉండి ఉంటుంది. చినుగుల్ని కుదుతుందనే అనుకున్నాం కానీ అమ్మ తన ప్రేమతో కుటుంబాన్ని కూడా కుదుతుందనే భావన గోపిగారు తన కవిత్వంలో ఎంతో ఆర్ద్రంగా చెప్పారో కదా...!

దాదాపు యాభై సంవత్సరాల గోపిగారి సాహిత్య జీవితాన్ని, అపార అనుభవాన్ని, యాభై గ్రంథాలసారాన్ని ఈ అయిదు పేరాల్లో పోగుచేయడానికి నేనేం రోబోను కాదు. గోపిగారి సాహిత్యం పై పందల కొద్ది గ్రంథాలు పచ్చాయి. డాక్టరేట్లు, డీలిట్‌లకు లెక్కేలేదు.

వారి ప్రతి కవిత పై పేజీలకు పేజీలు వ్యాఖ్యానించవచ్చు. కానీ ఇక్కడ అది సాధ్యం కాదు. వారి కవిత్వం గురించి మాట్లాడాలంటే సాధికారిత ఉండాలి. మర్రిచెట్టు లేని చోట చిన్నమొక్కనే దిక్కన్నట్టు ఈ రోజు ఈ సభలో నాలాంటి వాడికి ఇంతటి అవకాశం రావడం నిజంగా నాకు లభించిన గొప్ప గౌరవంగానే భావిస్తున్నాను. తెలుగు రాష్ట్రాలలోనైతే గోపిగారి గురించి మాట్లాడే అవకాశం రావడం అనేది గగన కుసుమమే..!

❀❀❀

## కరుణించి రావమ్మా...!

– అవధూత సుమంజుల

నీలినీలి మేఘమాలా
నింగినిడిచి నేలరావా
నీ రాకకై వేచి చూసే
రైతన్నల సెదదీర్చ...

చెరువులన్నీ ఎండిపాయే
బావులన్నీ ఆవిరాయే
భీష్మించిన గ్రీష్మానికి
బీటవారే నేలమ్మా...

ఎండిన పంటల జూచి
దిగులు చెందె అన్నదాత
కలతరేపే అలజడితో
తడిసి జడిసె రైతన్న...

కరిమబ్బుల చాటునుండి
తొంగిచూచే చినుకమ్మ
వరుణదేవునెదిరించి
కరుణించి భువికి రావా
దిన కర్షకుల బతుకున
దివ్యసిరులు కురిపించవా...

ముత్యపు చినుకుల తడిసి
మురిసిపోయే నేలమ్మా
చినుకు చినుకుతో కలిసి
నిండిపోయే చెరువమ్మా
వాగులన్నీ కలగలిసి
వరదలయ్యి పారెనంటా...

స్వాతి చినుకు స్పర్శచేత
ప్రకృతి పులకించు వేళ
చిట్టి పొట్టి పాపలంతా
చిందులేసి ఆడెనంట
అన్నదాత మోములోన
ఆనందం విరిసెనంటా...!!

❀❀❀

## ముఖ్యగమనిక

త్వరలోనే ఉగాది సందర్భంగా ఆవిష్కరించబోయే ముంబయి కవుల ప్రత్యేక సంచిక కోసం కవులు తమ కవితల్ని మహాసభ కార్యాలయంలో అందచేయాలని కోరుతున్నాం.

- **కవితలు 30 పంక్తులకు మించి ఉండరాదు.**
- **గతంలో ఎక్కడా ప్రచురించబడి ఉండకూడదు.**
- **కవిత సొంతమనే హామీ పత్రం సమర్పించాలి.**
- **కవితతో పాటు తమ ఫోటోను తప్పని సరిగా జతచేయాలి**
- **కవితలు అందించేందుకు చివరి తేది 20 ఏప్రిల్ 2016**
- **ఇతరుల మనోభావాల్ని కించపరిచే విధంగా ఉండకూడదు.**

మహారాష్ట్ర ముఖ్యంగా ముంబయి పరిసర నగరాల తెలుగు సాహిత్యానికి మంచిరోజులు వచ్చాయి. త్వరపడండి. మీలో ఉన్న కవితాభినివేశానికి మెరుగులు దిద్దుకొండి. ఆంధ్రమహాసభ మీ వెంట ఉంటుంది...!


Simple Transportation
తెలుగు భాంధవులందరికీ
ఉగాది శుభాకాంక్షలు
E.N. Rao
93226 48385
Citi Trans Service
ALL INDIA BULK PARCEL SERVICES
BY AIR & TRAIN
MUMBAI:
Shop No. 3, Jagadamba Niwas, New Prabhadevi Road, Mumbai - 400 025 - Mob.: 90295 35095
BHIWANDI:
Valpada Gaon, Next to Globe Complex, Anjur Mankoli Road, Bhiwandi. - Mob.: 89760 76044
Website: www.cititransservice.com - E-mail: cititransservice@gmail.com
Advt.


తెలుగు భాంధవులందరికీ
ఉగాది
శుభాకాంక్షలు
Dasharath B. Jindam
ARCHANA
GARMENTS
Specialist in 100% Pure Linen
Opp. Worli B.D.D.Chawl No. 105, S.S.Amrutwar Marg,
Mumbai - 400 013 - Mob.: 98330 30334
Advt.

॥ గణేశయ నమ ॥

అవినాశ్ పాటిల్
మయూర్ అవినాశ్ పాటిల్
అస్మిత అవినాశ్ పాటిల్

# మయూర్ క్యాటరర్స్

## మరియు డెకొరేటర్స్







సమస్త తెలుగు ప్రజలందరికీ హార్ధిక

# ఉగాది

# శుభాకాంక్షలు



**పెళ్లి మరియు ఇతర శుభకార్యములకై**
**రుచికరమైన భోజనాల కొరకు సంప్రదించండి**

93222 24550 / 93249 23020 / 93242 42458 / 98211 47636
90042 00752 / 76668 96756 / 93200 09652
022 - 24306246 - ఫాక్స్ - 022-24331927

E-mail: mayurcaterers@gmail.com
Web: www.mayurcaterers.net

తావ్‌డే వాడి, రూమ్ నం. 05, భవాని శంకర్ రోడ్, చిత్‌లే పత్, పోర్చుగీస్ చర్చ్ వెనుక,
వర్తక్ హాల్ పక్కకు, దాదర్ (ప.), ముంబాయి - 400 028

Advt.